www.prajadeevena.com

# ప్రజా దీవెన

సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

నల్లగొండ | సంపుటి : 11 | సంచిక : 317 | శుక్రవారం | 18 సెప్టెంబర్ 2026 | పేజీలు : 04 వెల ₹5

"మిమ్మల్ని చైతన్యవంతం చేయని మౌనం వ్యర్థం; అలాగే, అంతరంగంలో మౌనానికి, శాంతికి మరియు సామరస్యానికి చోటు కల్పించని సంగీతం కూడా వ్యర్థమే. "కారణం లేకుండా మీరు దుఃఖించలేరు, కానీ కారణం లేకుండా సంతోషంగా ఉండగల రు. మనం గుర్తుంచుకోవాల్సిన జ్ఞానం ఇదే ఏ కారణం లేకుండా కూడా నేను సంతోషంగా ఉండ గల ను."

- గురుదేవ్ శ్రీ శ్రీ రవి శంకర్ జీ



## త్యాగధనులు స్ఫూర్తితో

# ఆధునిక తెలంగాణ



### ఆత్మగౌరవం, స్వేచ్ఛ, సామాజిక న్యాయమే ప్రజాపాలనకు పునాదులు

### సెప్టెంబరు 17 అంటే గతమే కాదు.. బాధ్యత కూడా గుర్తు చేసే రోజు

### ప్రజాపాలన వేడుకల్లో సీఎం రేవంత్

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** తెలంగాణ ప్రజలు స్వేచ్ఛ, ఆత్మగౌరవం, హక్కుల కోసం జరిపిన పోరాటాల చరిత్రను మరువబోమని.. ఆ పోరాటాల స్ఫూర్తితో ఆధునిక తెలంగాణను నిర్మిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజా పాలన అంటే ప్రజల మాటకు విలువ ఇవ్వడం, వారి సమస్యలకు పరిష్కారం చూపడం, హక్కులను కాపాడటం,

మిగతా 2 లో

## హైదరాబాద్‌లో హార్వర్డ్ కోర్సులు

**డిసెంబరు నుంచి ఔత్సాహికులకు ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ కోర్సులు అందుబాటులోకి..**

**ఫ్యూచర్ సిటీలో ఎడ్యుకేషన్ హబ్‌ను తీర్చిదిద్దుతున్నాం**

**యూకే బిజినెస్ స్కూల్స్ బృందంతో సీఎం రేవంత్**



వచ్చే డిసెంబరు నుంచి హైదరాబాద్‌లోని ఔత్సాహికులకు.. హార్వర్డ్ యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ కోర్సులు అందుబా టులోకి రానున్నాయని సీఎం రేవంత్ తెలిపారు.



## అబద్ధాల ముఖ్యమంత్రీ

# లెక్క లెక్కడ తేల్చుకుందాం

**మీకు ధైర్యముంటే సుప్రీంకోర్టు సీజేకు లేఖ రాయాలి**

**అబద్ధాల ముఖ్యమంత్రీ.. కేసీఆర్‌కు క్షమాపణ చెప్పు!**

**వెయ్యి ఎకరాల ఫాంహౌస్ అని ఏండ్లుగా దుష్ప్రచారం**

**67 ఎకరాలేనని శాసనసభ సాక్షిగా ఒప్పుకొన్న సీఎం**

**రేవంత్ చిల్లర మాటలకు బెదరం, దోపిడీని వదిలిపెట్టం**

**గ్యారెంటీలపై గల్లా పడుతమనే అసెంబ్లీ నుంచి సస్పెన్షన్**

**8 వేల ఎకరాలు కబ్జా చేసినట్టు నిరూపిస్తే ఏ శిక్షకైనా రెడీ**

**రేవంత్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆగ్రహం**

కేసీఆర్ ఫామ్‌హౌస్ వెయ్యి ఎకరాలని పదే పదే అబద్ధాలు చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వెంటనే తప్పు ఒప్పుకొని క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. 'ఫామ్‌హౌస్ 67 ఎకరాలేనని ఒప్పుకొన్న నువ్వు మిగతా 933 ఎకరాలను ఏం చేసినవ్? 22-ఏలో పెట్టి కబ్జాపెట్టినవా?' అని సూటిగా ప్రశ్నించారు.

## భూస్వాములైతే భూముల లెక్కలెందుకు దాచారు

### 2004 వరకు కేసీఆర్‌కు ఎకరా భూమి లేదు

కేటీఆర్ పేరుతో ఉన్న వ్యవసాయ భూమి ఎకరా అని 2009 అఫిడవిట్లో చూపారు

ఇప్పుడు 440 ఎకరాలు ఎక్కడినుంచి వచ్చాయ్?

నిలదీసిన మంత్రి పొంగులేటి

బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ కుటుంబానికి ఆస్తులు.. ఉద్యమకారులకు అప్పులని వ్యాఖ్య

03



# ఎర్రవల్లిలో శాటిలైట్ సర్వే

**ఎర్రవల్లిలో 388 ఎకరాల ప్రభుత్వ భూమి కోసం సర్వే**

**ఆర్డీవో చంద్రకళ నేతృత్వంలో రికార్డుల పరిశీలన**

**సర్వేను అడ్డుకున్న ఎర్రవల్లి గ్రామ రైతులు**

**ఉద్రిక్తతల మధ్య సర్వేను కొనసాగించిన అధికారులు**

**కేసీఆర్ కుటుంబ ఆస్తి వివరాలతో రాజధానిలో ఫ్లెక్సీ**

**సత్యం రామలింగరాజు భూములు మీ వద్ద ఎలా?**

**ఎంపీలంతా కలిసి ఎర్రవల్లిపై విచారిస్తాం: చామల**

వివరాలు 3 లో



సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలో రెవెన్యూ అధికారుల సర్వే మొదలైంది. కేసీఆర్ ఫాంహౌస్‌లో కలుపుకొన్న 388 ఎకరాల ప్రభుత్వ భూములను 30 రోజుల్లో వెలికితీసి దళితులకు పంచుతానంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శాసనసభా ముఖంగా ప్రకటించిన నేపథ్యంలో ఆయన ఆదేశాల మేరకు గురువారం రెవెన్యూ అధికారులు గ్రామానికి వచ్చారు. సిద్దిపేట కలెక్టర్ సారథ్యంలో గజ్వేల్ ఆర్డీవో వీవీఎల్ చంద్రకళ నేతృత్వంలో జిల్లా సర్వే ఏడీ సుదర్శన్, మర్కుక్ మండల ఆర్ఐ హరీశ్ కుమార్ రంగంలోకి దిగారు. ఉదయం నుంచే మర్కుక్ తహసీల్దార్ కార్యాలయంలో ఎర్రవల్లి గ్రామంలోని ప్రభుత్వ భూముల వివరాలను సేకరించారు.



04

# ప్రపంచ నమ్మికకు ప్రతీక 'భారత్'

### భారత్ పైనే ఇప్పుడు ప్రపంచం విశ్వాసం

అంతర్జాతీయ ఏకాభిప్రాయానికి నిదర్శనం

భారత్ పైనే ప్రపంచానికి ఉన్న నమ్మికకు ప్రతీక

సెమీకండక్టర్ రంగంలో ఎంతో పురోగతి

ప్రపంచ మార్కెట్లకు చేరుతున్న మన సెమీకండక్టర్లు

కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకువెళ్లాలి

ప్రారంభ ప్రసంగంలో ప్రధాని నరేంద్ర మోడీ

## పది సెకన్లలో చంపేశాడు..!!



02

నిజామాబాద్‌లో నడిరోడ్డుపై దారుణ హత్య

యూట్యూబర్ వైష్ణవి భర్తను చంపిన దుండగుడు

కారులోంచి దిగి కత్తితో కిరాతకంగా చంపి పరారీ

నా చెల్లిని చంపిన వాడిని హతమార్చానంటూ వైష్ణవి సోదరుడి వీడియో

జగిత్యాల జిల్లా కోరుట్ల ఠాణాలో లొంగుబాటు

# త్యాగధనులు స్ఫూర్తితో ఆధునిక తెలంగాణ

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వ వనరులు అందరికీ చేరేలా చూడటమేనని తెలిపారు. గురువారం ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా గన్‌పార్కులోని అమరవీరుల స్థూపం వద్ద సీఎం నివాళులర్పించారు. అనంతరం పబ్లిక్ గార్డెన్‌లో నిర్వహించిన ప్రజాపాలన వేడుకల్లో పాల్గొని ప్రసంగించారు. రజాకార్ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా, భూమి-భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం ప్రజలు అనేక పోరాటాలు చేశారని గుర్తుచేశారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలే ప్రభుత్వ నిర్ణయాలకు ప్రామాణికమని పేర్కొన్నారు. రాష్ట్ర తలసరి ఆదాయం రూ.4,18,931కు చేరిందని, ఇది దేశ తలసరి ఆదాయం కంటే దాదాపు 91 శాతం అధికమని తెలిపారు. అభివృద్ధి అంకెల్లో మాత్రమే కాకుండా ప్రజల జీవితాల్లో కనిపించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టంచేశారు.



## అన్ని వర్గాలకు సంక్షేమ, అభివృద్ధి పథకాలు

రైతు సంక్షేమానికి రూ.1.72 లక్షల కోట్లు ఖర్చు చేశామని సీఎం తెలిపారు. ప్రభుత్వ మద్దతుతో వరి సాగు విస్తీర్ణం, దిగుబడిలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నంబర్‌వన్ స్థానంలో నిలిచిందని చెప్పారు. భూభారతి చట్టంతో భూ పరిపాలనలో సంస్కరణలు, భూధార్, ఏఐ ఆధారిత భూమిత్ర సేవలు ప్రారంభించామని..5.94 లక్షల మంది రైతులకు పట్టాదార్ పాస్‌బుక్స్ జారీ చేశామని తెలిపారు. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా కోసం న్యాయపోరాటం చేస్తున్నామని.. పాలమూరు-రంగారెడ్డి, సీతారామ, ఎస్ఎల్‌బీసీ తదితర ప్రాజెక్టుల పనులను వేగవంతం చేస్తున్నామని వెల్లడించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో మహాలక్ష్మి, గృహజ్యోతి వంటి పథకాలను ప్రారంభించినట్లు చెప్పారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 3.42కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నామని, 15 లక్షలకు పైగా కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశామని వివరించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత పింఛన్ల కింద సుమారు రూ.31వేల కోట్లు అందించామని చెప్పారు. మరో 2.25లక్షల మందికి పింఛన్లు ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల తొలి దశలో రూ.22,500 కోట్లతో 4.50 లక్షల ఇళ్లు మంజూరు చేశామని, రెండో దశలో మరో 2.50 లక్షల ఇళ్లు మంజూరు చేసినట్లు తెలిపారు.

సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వేను శాస్త్రీయంగా నిర్వహించి, దాని ఆధారంగా విద్య, ఉపాధి, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులను శాసనసభ ఆమోదించి రాష్ట్రపతి ఆమోదానికి పంపినట్లు చెప్పారు. ఫిబ్రవరి 4ను తెలంగాణ సోషల్ జస్టిస్ డేగా నిర్వహిస్తున్నామని గుర్తుచేశారు. విద్యార్థులకు అత్యాధునిక విద్యను అందించేందుకు ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని, సీఎం సహాయనిధి ద్వారా 5.19 లక్షల మందికి రూ.2,526 కోట్ల సాయం అందించినట్లు వివరించారు. పేదలకు అత్యాధునిక వైద్యం అందించేందుకు గోషామహల్‌లో రూ.2,700 కోట్లతో కొత్త ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణం ప్రారంభమైందని తెలిపారు. సనత్‌నగర్‌లో మర్రి చెన్నారెడ్డి టిమ్స్‌ని ప్రారంభించామని.. అల్వాల్, ఎల్‌బీనగర్ టిమ్స్‌లను త్వరలో అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా రూ.38,595 కోట్లతో 122.9 కిలోమీటర్ల మెట్రో రెండో దశ విస్తరణకు ప్రతిపాదనలు పంపామని సీఎం తెలిపారు. డిసెంబరులో జరిగే ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026 సందర్భంగా ఫ్యూచర్ సిటీ మాస్టర్‌ప్లాన్‌ను ఆవిష్కరిస్తామని చెప్పారు. ఫ్యూచర్ సిటీలో టీసీఎస్ రూ.70వేల కోట్లతో ఏఐ డేటా సెంటర్, అమెజాన్ రూ.లక్ష కోట్లతో డేటా సెంటర్ నిర్మాణం చేపడుతున్నాయని తెలిపారు. రీజినల్ రింగ్ రోడ్డు, గ్రీన్‌ఫీల్డ్ హైవేలు, డ్రైపోర్టులు, హైదరాబాద్-నాగ్‌పూర్, హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-విజయవాడ పారిశ్రామిక కారిడార్లు తెలంగాణ ముఖచిత్రాన్ని మార్చనున్నాయన్నారు. సెప్టెంబరు 17 గతాన్ని గుర్తు చేసే రోజే కాదని.. బాధ్యతనూ గుర్తు చేసే రోజు అని అన్నారు.

# హైదరాబాద్‌లో హార్వర్డ్ కోర్సులు

**డిసెంబరు నుంచి ఔత్సాహికులకు ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ కోర్సులు అందుబాటులోకి..**

**ఫ్యూచర్ సిటీలో ఎడ్యుకేషన్ హబ్‌ను తీర్చిదిద్దుతున్నాం**

**యూకే బిజినెస్ స్కూల్స్ బృందంతో సీఎం రేవంత్**



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** వచ్చే డిసెంబరు నుంచి హైదరాబాద్‌లోని ఔత్సాహికులకు.. హార్వర్డ్ యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ కోర్సులు అందుబాటులోకి రానున్నాయని సీఎం రేవంత్ తెలిపారు. తెలంగాణను 'గ్లోబల్ నాలెడ్జ్ హబ్'గా తీర్చిదిద్దే లక్ష్యంతో.. గురువారం ఆయన ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలో యూకే బిజినెస్ స్కూల్స్ బృందంతో సమావేశమయ్యారు. యూకే హౌస్ ఆఫ్ లార్డ్స్ సభ్యుడు కరణ్ బిలిమోరియా, బ్రిటిష్ కౌన్సిల్ డైరెక్టర్ జనక పుష్పనాథన్, చార్టర్డ్ అసోసియేషన్ ఆఫ్ బిజినెస్ స్కూల్స్ సీఈవో ఫ్లోరా హామిల్టన్, బ్రిటిష్ డిప్యూటీ హైకమిషనర్, యూకేకు చెందిన వివిధ యూనివర్సిటీల ప్రతినిధులు ఈ భేటీలో పాల్గొన్నారు. తెలంగాణ విద్యా వ్యవస్థ, పరిశ్రమలు, భవిష్యత్తు పెట్టుబడులపై సీఎం ఈ సమావేశంలో పలు కీలక విషయాలు వెల్లడించారు. విశ్వవిద్యాలయాల అవసరాలకు తగ్గట్టు అన్ని ఏర్పాట్లూ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఎంఐటీ, పర్డ్యూ వంటి పలు ఐవీ లీగ్ యూనివర్సిటీలు హైదరాబాద్‌లో ఆఫ్ షోర్ క్యాంపసలను ఏర్పాటు చేసే ప్రక్రియ మొదలుపెట్టినట్టు చెప్పారు. యూకే బిజినెస్ స్కూల్స్ తెలంగాణలో ఏర్పాటైతే ప్రపంచ స్థాయి కార్పొరేట్ వ్యాపార సంస్థలు రాష్ట్రం వైపు చూస్తాయని.. అదే సమయంలో ఇక్కడి విద్యార్థులు, అధ్యాపకులకు అంతర్జాతీయ స్థాయి అవకాశాలు అందుబాటులో ఉంటాయని ఆయన పేర్కొన్నారు.

రాష్ట్ర విద్యార్థుల్లో విదేశీ భాషా నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మారుతున్న మార్కెట్ అవసరాలకు అనుగుణంగా యువతకు అత్యాధునిక నైపుణ్య శిక్షణ అందించేందుకు భారత్ ఫ్యూచర్ సిటీలో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నట్టు వివరించారు. అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అభివృద్ధి చేస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీలో ఎడ్యుకేషన్ హబ్‌ను తీర్చిదిద్దుతున్నామని.. దాంతో భావితరాలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని చెప్పారు. డిసెంబరులో అక్కడ నిర్వహించనున్న 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026'కు రావాలంటూ యూకే బృందానికి ఆహ్వానం పలికారు. ప్రపంచస్థాయి వర్సిటీలు, ఫార్చ్యూన్ 500 కంపెనీలను రాష్ట్రానికి తేవడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని సీఎం తెలిపారు.

# పది సెకన్లలో చంపేశాడు..!!

**నిజామాబాద్‌లో నడిరోడ్డుపై దారుణ హత్య**

**యూట్యూబర్ వైష్ణవి భర్తను చంపిన దుండగుడు**

**కారులోంచి దిగి కత్తితో కిరాతకంగా చంపి పరారీ**

**నా చెల్లిని చంపిన వాడిని హతమార్చానంటూ వైష్ణవి సోదరుడి వీడియో**

**జగిత్యాల జిల్లా కోరుట్ల ఠాణాలో లొంగుబాటు**





**నిజామాబాద్ :** నిజామాబాద్‌లో గురువారం సాయంత్రం దారుణ హత్య జరిగింది. జగిత్యాలకు చెందిన యూట్యూబర్ వైష్ణవి హత్య కేసులో ప్రధాన నిందితుడైన ఆమె భర్త చిత్తరి హరిబాబు(26) హత్యకు గురయ్యాడు. ఓ కారులో నుంచి దిగిన గుర్తు తెలియని వ్యక్తి.. రహదారి పక్కన ఉన్న హరిబాబుపై కత్తితో విచక్షణారహితంగా దాడి చేసి హతమార్చి పరారయ్యాడు. కేవలం పది సెకన్ల వ్యవధిలోనే ఇదంతా జరగడం గమనార్హం. అయితే, ఈ హత్య తానే చేశానంటూ వీడియో విడుదల చేసిన వైష్ణవి సోదరుడు సంతోష్.. కాసేపటి తర్వాత పోలీసులకు లొంగిపోయాడు. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. జగిత్యాల జిల్లా కోరుట్లలోని మాదాపూర్‌కి చెందిన చిత్తరి హరిబాబు(26), యూట్యూబర్ అయిన వైష్ణవి(20) ప్రేమించుకొని గతేడాది మే నెలలో వివాహం చేసుకున్నారు. ఈ ఏడాది మార్చి 17న వైష్ణవి హత్యకు గురైంది. అదనపు కట్నం కోసం వేధింపులకు గురి చేసిన హరిబాబే ఆమెను హత్య చేసినట్టు పోలీసు దర్యాప్తులో తేలింది. వైష్ణవికి 12 మంది సోదరులు (పెదనాన్న, బాబాయిల కుమారులు) ఉండగా.. తమ సోదరిని హతమార్చిన హరిబాబును చంపేస్తామని వారు అప్పట్లో బహిరంగంగా చెప్పారు. అయితే, వైష్ణవి హత్య కేసులో అరెస్టయిన హరిబాబు నెల రోజుల క్రితం బెయిల్‌పై విడుదలయ్యాడు. అనంతరం ప్రాణ భయంతో తన తల్లి లక్ష్మితో కలిసి జగిత్యాల నుంచి నిజామాబాద్‌కు మకాం మార్చాడు. నిజామాబాద్ ఆర్‌ఆర్ చౌరస్తాలో మొక్కజొన్న కండెలు విక్రయిస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో గురువారం సాయంత్రం ఐదు గంటల సమయంలో ఆర్‌ఆర్ చౌరస్తాలోని ఓ పానీపూరి బండి వద్ద హరిబాబు బాటిల్‌లో నీళ్లు నింపుకుంటున్నాడు. అదే సమయంలో రోడ్డుకి మరో వైపు ఆగిన ఓ కారులో నుంచి దిగిన గుర్తు తెలియని వ్యక్తి.. వేగంగా వచ్చి కొబ్బరిబొండాలు కొట్టే కత్తితో హరిబాబు తల, మెడపై విచక్షణారహితంగా నరికి తిరిగి కారులో వెళ్లిపోయాడు. ఈ విషయం తెలిసి ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు.. రక్తపుమడుగులో పడి ఉన్న హరిబాబును ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే మరణించాడని వైద్యులు వెల్లడించారు. సీసీ కెమెరా ఫుటేజీల ఆధారంగా పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. కాగా, హరిబాబును చంపేస్తామని వైష్ణవి సోదరులు చేసిన హెచ్చరికలు, వైష్ణవి మార్చి 17న మృతి చెందగా.. హరిబాబు సెప్టెంబరు 17న హత్యకు గురికావడం తదితర విషయాల వల్ల హరిబాబు హత్యలో వైష్ణవి సోదరుల పాత్రపై అనుమానాలు ఉన్నాయి. ఈ క్రమంలో తన చెల్లిని చంపిన హరిబాబును తానే చంపేశానని, పోలీసులకు లొంగిపోతున్నానని వైష్ణవి సోదరుడు సంతోష్ ఓ సెల్ఫీ వీడియో విడుదల చేశాడు. అనంతరం గురువారం రాత్రి జగిత్యాల జిల్లా కోరుట్ల పోలీస్ స్టేషన్‌కు వచ్చి పోలీసులకు లొంగిపోయాడు. పోలీసులు నిందితుడిని నిజామాబాద్ జిల్లా పోలీసులకు అప్పగించారు. కేసులో పోలీసు దర్యాప్తు కొనసాగుతోంది.

# భూస్వాములైతే భూముల లెక్కలెందుకు దాచారు

**నాటి ఎన్నికల అఫిడవిట్‌లో ఆయనే వెల్లడించారు**

**కేటీఆర్ పేరుతో ఉన్న వ్యవసాయ భూమి ఎకరా అని 2009 అఫిడవిట్లో చూపారు**

**ఇప్పుడు 440 ఎకరాలు ఎక్కడినుంచి వచ్చాయ్?**

**భూస్వాముల కుటుంబమైతే భూముల వివరాలు ఎందుకు దాచారు? : నిలదీసిన మంత్రి పొంగులేటి**

**బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ కుటుంబానికి ఆస్తులు.. ఉద్యమకారులకు అప్పులని వ్యాఖ్య**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** తనకు 2004 వరకు ఒక్క ఎకరం భూమి కూడా లేదని అదే ఏడాది కరీంనగర్ లోక్‌సభ ఎన్నికల అఫిడవిట్‌లో కేసీఆర్ స్వయంగా వెల్లడించారని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సున్నా ఎకరాల నుంచి వేల కోట్ల ఆస్తులకు ఎదిగిన భూబకాసురుడు కేసీఆర్ అని గురువారం ఎక్స్ వేదికగా మంత్రి మండిపడ్డారు. ఎకరా భూమి కూడా లేదని తెలిపిన కేసీఆర్‌కు.. ఇప్పుడు 440 ఎకరాలు ఎక్కడి నుంచి వచ్చాయో చెప్పాలన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో, ఆ తర్వాత అధికారంలోకి వచ్చాక పదేళ్ల పాలనలో కేసీఆర్ భూములు భారీగా పెరిగాయని 2004 నాటి ఆయన ఎన్నికల అఫిడవిట్ స్పష్టం చేస్తోందని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో కేసీఆర్ కుటుంబానికి రూ.కోట్ల ఆస్తులు సమకూరితే.. తెలంగాణ ఉద్యమకారులకు అప్పులు మిగిలాయన్నారు. ఇవాళ కేసీఆర్ వద్ద రూ.వందల కోట్ల ఆస్తులు ఉన్నాయంటే పేదలు, దళితుల అసైన్డ్ భూములను దోచుకోవడం వల్లనే సాధ్యమైందని మంత్రి పొంగులేటి విమర్శించారు. ఉద్యమకారుల త్యాగాల పునాదుల మీద రూ.లక్ష కోట్ల ఆస్తులను కల్వకుంట్ల కుటుంబం అక్రమంగా సంపాదించిందన్నారు. పుట్టుకతోనే కేసీఆర్‌కు వందల ఎకరాలు ఉన్నాయని బొంకుతున్న కేటీఆర్.. 2004 ఎన్నికల అఫిడవిట్‌లో వాటిని ఎందుకు చూపలేదు... అంటే ఎన్నికల సంఘానికి తప్పుడు సమాచారం ఇచ్చారా..? ప్రజలకు అబద్ధాలు చెబుతున్నారా అని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబానికి 9 జిల్లాల్లో, 24 మండలాల్లో, 31 గ్రామాల్లో 440 ఎకరాల భూమి ఉందని, ఇదంతా ఎక్కడి నుంచి వచ్చిందో చెప్పాలని సీఎం రేవంత్ రెడ్డి బుధవారం శాసనసభలో ప్రశ్నించారని... ఇదే కాకుండా బినామీల పేరుతోనూ వందల ఎకరాలు దోచుకున్నారని, రాష్ట్రాన్ని దోపిడీ చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేసినట్లు మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. కేటీఆర్, ఆయన భార్య, పిల్లల పేరుతో ఎర్రవల్లి, జన్వాడ, మర్కూక్, వెంకటాపూర్ పరిధిలో 123.19 ఎకరాలు ఉందన్నారు. అయితే 2009 ఎన్నికల సమయంలో కేటీఆర్ ఇచ్చిన అఫిడవిట్‌లో మాత్రం రంగారెడ్డి జిల్లా శామీర్‌పేట్ మండలం దేవరయాంజల్ సర్వే నంబరు 437లో ఎకరం వ్యవసాయ భూమి మాత్రమే ఉందని, దాని విలువ రూ.50 లక్షలుగా చూపారని మంత్రి తెలిపారు. కాగా కేటీఆర్ భార్య పేరుతో వ్యవసాయేతర భూమి అల్వాల్ పాకల్‌కుంట సర్వే నంబరు 569,676 పరిధిలో 660 గజాలు ఉందని, దాని విలువ రూ.67.20 లక్షలుగా చూపారన్నారు.. మల్కాజ్‌గిరి సర్వే నంబరు 171లో 534 చదరపు గజాల ప్లాట్, దాని విలువ రూ.32.04 లక్షలని, మొయినాబాద్ సర్వే నంబర్లు 94,99,100,101,102 పరిధిలో 400 చదరపు గజాలు ఉందని ఆయన పేర్కొన్నారు. కొండాపూర్‌లో ఉన్న శ్రీనిలయ నెస్ట్ అపార్ట్‌మెంట్‌లో మూడు ఫ్లాట్లు (101,348,35) ఉన్నాయని, వాటి విలువ రూ.90 లక్షలుగా పేర్కొన్నారని, అలాగే వివిధ ప్రాంతాల్లో 123 ఎకరాలు ఎలా వచ్చిందో ప్రజలకు సమాధానం చెప్పాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు. తాతల కాలం నుంచి భూస్వాములం, దొరలమని చెబుతున్న కేటీఆర్.. 2009 అఫిడవిట్‌లో వారికి ఉన్న ఈ భూముల వివరాలు ఎందుకు చూపలేదని ప్రశ్నించారు. కాగా హనుమకొండ కలెక్టరేట్‌లో గురువారం నిర్వహించిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో మంత్రి పొంగులేటి ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ.. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం హైదరాబాద్‌కు దీటుగా ఉమ్మడి వరంగల్ జిల్లా, ట్రైసిటీ అభివృద్ధి చేస్తోందన్నారు. గ్రేటర్ వరంగల్ జిల్లాలో ఇందిరమ్మ టవర్స్ నిర్మిస్తామని మంత్రి ప్రకటించారు. నగరంలో తాగునీరు, మౌలిక వసతుల అభివృద్ధికి రూ.551 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు.

# కేసీఆర్ కుటుంబ భూములపై విచారణ జరగాల్సిందే..

**అన్ని ఎకరాలు ఎక్కడి నుంచి వచ్చాయో తేలాలి.. టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** కేసీఆర్ కుటుంబానికి చెందిన భూములపై సమగ్ర విచారణ జరగాల్సిందేనని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీకి కట్టుబడి కేసీఆర్ ఫాంహౌస్ లోని ప్రభుత్వ భూమిని అక్కడ డప్పు కొట్టిన ప్రతి దళితుడికి పంచాల్సిందేనని విజ్ఞప్తి చేశారు. 2004, 2009లో కేసీఆర్‌కు వ్యవసాయ భూములే లేవని, అలాంటిది 2026 నాటికి 67 ఎకరాల భూములు కేసీఆర్‌కు, ఆయన భార్యకు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. 2010లో దేవరయాంజల్‌లో ఒక ఎకరం భూమి మాత్రమే ఉందని ప్రకటించిన కేటీఆర్.. 2026 నాటికి కేటీఆర్‌కు, ఆయన భార్య శైలిమ, కుమార్తె, కుమారుడుకి 123 ఎకరాలు ఎలా వచ్చాయో చెప్పాలని డిమాండ్ చేశారు. ఉద్యమాలు చేసిన వారు సర్వం కోల్పోతే.. కేసీఆర్ కుటుంబం మాత్రం భూములను కొల్లగొట్టిందని మండిపడ్డారు. గురువారం ఢిల్లీలో పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌తో మహేశ్ గౌడ్ భేటీ అయ్యారు. అనంతరం తెలంగాణ భవన్‌లో మీడియా ప్రతినిధులతో ఆయన ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. కేసీఆర్ కుమారుడు కేటీఆర్ చెప్పే నీతి కథల్లో నీతి ఎంత ఉందో వాళ్లు సమర్పించిన అఫిడవిట్‌లే స్పష్టం చేస్తాయని, వాళ్ల అఫిడవిట్‌లే భూఅక్రమాలను, అవకతవకలను బహిర్గతం చేస్తాయన్నారు. కొండా సురేఖ పార్టీలో కొనసాగుతానని ప్రకటించడం శుభపరిణామన్నారు. కొండా సురేఖ ముక్కు సూటి మనిషి అని, ఆమె ప్రొఫైల్ చిన్నది కాదని చెప్పారు. దసరాలోపు ఖాళీగా ఉన్న డీసీసీలతో పాటు రెండు, మూడు డీసీసీల మార్పు ఉంటుందని.. నామినేటెడ్, కార్పొరేషన్ పదవుల భర్తీ పూర్తవుతుందని తెలిపారు. మంత్రివర్గ విస్తరణ అంశం ముఖ్యమంత్రి పరిధిలోనిదని స్పష్టం చేశారు. మంత్రివర్గంలో తనకు చోటు కల్పిస్తారని జరుగుతున్న ప్రచారంపై స్పందిస్తూ.. మంత్రి పదవిని తాను అడగలేదని, ఇచ్చేవాళ్లు కూడా తనను అడగలేదని బదులిచ్చారు. ఒకవేళ ఆ అవకాశం వస్తే మంత్రి పదవి తీసుకోవాలా? వద్దా? అప్పుడు ఆలోచిస్తానని.. అసలు మంత్రి పదవి కంటే పీసీసీ పదవే పెద్దదని వ్యాఖ్యానించారు.

# నేడు హైదరాబాద్‌లో దక్షిణాది రాష్ట్రాల వ్యవసాయ సదస్సు

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** దక్షిణాది రాష్ట్రాల వ్యవసాయ, అనుబంధ రంగాల సదస్సు శుక్రవారం హైదరాబాద్‌లో జరగనుంది. కేంద్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరిగే ఈ సదస్సులో తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాల వ్యవసాయ మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొననున్నారు. ఈ సదస్సులో కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌తోపాటు దక్షిణాది రాష్ట్రాల వ్యవసాయ మంత్రులు ప్రసంగించనున్నారు. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గత రెండేళ్లలో ప్రభుత్వం చేపట్టిన రైతు సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తారు.

# అబద్ధాల ముఖ్యమంత్రీ లెక్కలెక్కడ తేల్చుకుందాం

**మీకు ధైర్యముంటే సుప్రీంకోర్టు సీజేకు లేఖ రాయాలి**
**అబద్ధాల ముఖ్యమంత్రీ.. కేసీఆర్‌కు క్షమాపణ చెప్పు!**
**వెయ్యి ఎకరాల ఫాంహౌస్ అని ఏండ్లుగా దుష్ప్రచారం**
**67 ఎకరాలేనని శాసనసభ సాక్షిగా ఒప్పుకొన్న సీఎం**
**రేవంత్ చిల్లర మాటలకు బెదరం, దోపిడీని వదిలిపెట్టం**
**గ్యారెంటీలపై గల్లా పడుతమనే అసెంబ్లీ నుంచి సస్పెన్షన్**
**8 వేల ఎకరాలు కబ్జా చేసినట్టు నిరూపిస్తే ఏ శిక్షకైనా రెడీ**
**రేవంత్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆగ్రహం**




**ప్రజా దీవెన, హైదరాబాద్ :** కేసీఆర్ ఫామ్‌హౌస్ వెయ్యి ఎకరాలని పదే పదే అబద్ధాలు చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వెంటనే తప్పు ఒప్పుకొని క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. 'ఫామ్‌హౌస్ 67 ఎకరాలేనని ఒప్పుకొన్న నువ్వు మిగతా 933 ఎకరాలను ఏం చేసినవ్? 22-ఏలో పెట్టి కబ్జాపెట్టినవా?' అని సూటిగా ప్రశ్నించారు. వాటిని చూపితే ప్రభుత్వానికే రాసిస్తామని తేల్చిచెప్పారు. రేవంత్‌రెడ్డి రాజకీయ జీవితంలో దీనిని మించిన సెల్ఫ్‌గోల్ మరొకటి లేదని దెప్పిపొడిచారు. 'రేవంత్‌రెడ్డి.. నీకు చిత్తశుద్ధి ఉంటే కేసీఆర్ పుట్టిన 1954 నుంచి ఇప్పటివరకు సంపాదించిన ఆస్తులు.. నువ్వు పుట్టినప్పటి నుంచి ఇప్పటిదాకా కూడబెట్టుకున్న ఆస్తులపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణకు సిద్ధమా?' అని సవాల్ విసిరారు. ధైర్యముంటే వెంటనే సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌కు లేఖ రాయాలని డిమాండ్ చేశారు. విచారణలో తాము తప్పుచేసినట్టు తేలితే ఏ శిక్షకైనా సిద్ధమని ప్రకటించారు. గురువారం తెలంగాణ భవన్‌లో పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర, మండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రులు మహమూద్ అలీ, సబితాఇంద్రారెడ్డి, జీ జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. బుధవారం అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి చేసిన ఆరోపణలపై తీవ్రంగా స్పందించారు. హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైన చారిత్రక దినోత్సవాన్ని పురసరించుకొని రాష్ట్ర ప్రజలందరికీ కేటీఆర్ జాతీయ సమైక్యతా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఇంతటి పవిత్రమైన రోజున అసెంబ్లీలో చోటుచేసుకున్న అవాంఛనీయ పరిణామాల గురించి మాట్లాడాల్సి రావడం బాధాకరమని పేర్కొన్నారు.

### గ్యారెంటీల కోసం గల్లా పడతాం..

సీఎం రేవంత్‌రెడ్డి మాట మీద నిలబడే వ్యక్తి అయితే అసెంబ్లీని నెల రోజులు నడుపాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. 'ముందు బీఆర్ఎస్ సభ్యులపై సస్పెన్షన్ ఎత్తేయ్.. నీ కండ్లల్లోకి చూడటం కాదు.. గ్యారెంటీల కోసం గల్లాపడ్తాం' అని హెచ్చరించారు. వెయ్యి రోజుల విఫల పాలన, 22-ఏపై నిలదీస్తామని భయపడి బీఆర్ఎస్ సభ్యులను సభ నుంచి సస్పెండ్ చేశారని ఆరోపించారు. రైతుబీమా, రైతుభరోసా కోసం ఎదురుచూస్తున్న రైతులు.. ప్రతినెలా మహాలక్ష్మి కింద రూ.2,500 ఎప్పుడొస్తాయని ఎదురుచూస్తున్న ఆడబిడ్డలు.. రూ.18వేల వేతనం ఎప్పుడిస్తరని అడుగుతున్న అంగన్‌వాడీలు, ఆశ కార్యకర్తలు.. 4వేల పింఛన్ ఖాతాలో ఎప్పుడేస్తరని ఆశగా ఎదురుచూస్తున్న అవ్వాతాతల తరఫున బరాబర్ బరిగీసి కొట్లాడుతామని కేటీఆర్ తేల్చిచెప్పారు.

### రేవంత్ తీరుతో సీఎం పదవికి కళంకం

సీఎం రేవంత్‌రెడ్డి పవిత్రమైన శాసనసభను భయంకరంగా దుర్వినియోగం చేస్తూ ముఖ్యమంత్రి పదవికే తీవ్ర కళంకం తెస్తున్నారని కేటీఆర్ నిప్పులుచెరిగారు. పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నట్టు కేసీఆర్‌ను అనుకరించేందుకు నాలుగు పద్యాలు, కొటేషన్లు, పెద్దల పేర్లు చెబితే గొప్ప నేత కావాలని శ్రీశ్రీ పేరును ప్రస్తావించారు తప్ప.. ఆ మహాకవి పూర్తి పేరు రేవంత్‌రెడ్డికి తెలియదంటూ చురకలంటించారు. సభాముఖంగా తన తెలివితక్కువ తనాన్ని మరోసారి నిరూపించుకున్నారని కేటీఆర్ దుయ్యబట్టారు. రేవంత్ అజ్ఞాన ప్రదర్శన సమయంలో తాము సభలో లేకపోవడం అదృష్టంగా భావిస్తున్నామని చెణుకులు విసిరారు. అనుకోకుండా జాక్‌పాట్ తగిలినట్టు పదవులు వస్తే వ్యవస్థలు ఇలాగే తయారవుతాయని విమర్శించారు.

### యూపీఐ లావాదేవీలపై పన్ను ఆలోచన విరమించుకోండి

డిజిటల్ లావాదేవీలు, యూపీఐ లావాదేవీలపై పన్ను విధించే ఆలోచనను విరమించుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం ఎక్స్ వేదికగా కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరారు. దేశంలో యువ పారిశ్రామికవేత్తల ఎదుగుదలకు ముఖ్యంగా జెన్ జీ, జెన్ ఆల్ఫా తరాలు చిన్న వ్యాపారాలు, ఫ్రీలాన్సింగ్, సొంత ప్రాజెక్టులను సులభంగా నిర్వహించుకొనేందుకు యూపీఐ ఒక ప్రధాన వెన్నెముకగా మారిందని కేటీఆర్ పేర్కొన్నారు. సరికొత్త ఆలోచనలతో స్వయంఉపాధి పొందుతూ సూక్ష్మ వ్యాపారాలు చేస్తున్న యువతకు యూపీఐ సాంకేతికత ఎంతగానో తోడ్పడుతోందని ఆయన తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో డిజిటల్ లావాదేవీలపై పన్నులు విధించడం వల్ల ఆర్థిక సమ్మిళితత్వానికి గండిపడుతుందని, మైక్రో ఆంత్రప్రెన్యూర్లు మళ్లీ నగదు లావాదేవీల వైపే మొగ్గుచూపే ప్రమాదం ఉన్నదని హెచ్చరించారు.

# ఎర్రవల్లిలో శాటిలైట్ సర్వే

**ఎర్రవల్లిలో 388 ఎకరాల ప్రభుత్వ భూమి కోసం సర్వే**
**ఆర్డీవో చంద్రకళ నేతృత్వంలో రికార్డుల పరిశీలన**
**సర్వేను అడ్డుకున్న ఎర్రవల్లి గ్రామ రైతులు**
**ఉద్రిక్తతల మధ్య సర్వేను కొనసాగించిన అధికారులు**
**కేసీఆర్ కుటుంబ ఆస్తి వివరాలతో రాజధానిలో ఫ్లెక్సీ**
**తెలంగాణ తల్లి ఫ్లైఓవర్ మీద వేలాడదీసిన వ్యక్తులు**
**'ఆస్తులు కక్కిస్తాం రాసిపెట్టుకోండి' అంటూ రాతలు**
**వెంకటాపురం, ఎర్రవల్లిలోని 300 ఎకరాలెక్కడివి?**
**సత్యం రామలింగరాజు భూములు మీ వద్ద ఎలా?**
**ఎంపీలంతా కలిసి ఎర్రవల్లిపై విచారిస్తాం: చామల**





**గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలో రెవెన్యూ అధికారుల సర్వే మొదలైంది. కేసీఆర్ ఫాంహౌస్‌లో కలుపుకొన్న 388 ఎకరాల ప్రభుత్వ భూములను 30 రోజుల్లో వెలికితీసి దళితులకు పంచుతానంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శాసనసభా ముఖంగా ప్రకటించిన నేపథ్యంలో ఆయన ఆదేశాల మేరకు గురువారం రెవెన్యూ అధికారులు గ్రామానికి వచ్చారు. సిద్దిపేట కలెక్టర్ సారథ్యంలో గజ్వేల్ ఆర్డీవో వీవీఎల్ చంద్రకళ నేతృత్వంలో జిల్లా సర్వే ఏడీ సుదర్శన్, మర్కుక్ మండల ఆర్ఐ హరీశ్ కుమార్ రంగంలోకి దిగారు. ఉదయం నుంచే మర్కుక్ తహసీల్దార్ కార్యాలయంలో ఎర్రవల్లి గ్రామంలోని ప్రభుత్వ భూముల వివరాలను సేకరించారు.

ఆయా సర్వే నంబర్లలో ఉన్న భూముల విస్తీర్ణం, స్వభావం తెలుసుకున్నారు. అనంతరం సర్వే నంబర్ 325లో ఉండాల్సిన 388 ఎకరాల ప్రభుత్వ భూమి గురించి ఫామ్‌హౌస్ గోడకు 500 మీటర్ల దూరంలో ఉన్న భూమిలో శాటిలైట్ ద్వారా సర్వే చేపట్టారు. విషయం తెలుసుకున్న గ్రామస్థులు అక్కడకు చేరుకుని సర్వే అధికారులను, సిబ్బందిని అడ్డుకున్నారు. ఈ క్రమంలో కొంత ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. అయితే, సర్వే అధికారులు ఇవేవీ పట్టించుకోకుండా తమ పని తాము చేసుకుపోయారు. మర్కుక్ మండల తహసిల్దార్ సరిత, ఎస్ఐ యూనిస్, మండల రెవెన్యూ అధికారులు, సర్వే భూరికార్డుల శాఖ అధికారులతో గజ్వేల్ ఆర్డీవో వీవీఎల్ చంద్రకళ తహసిల్దార్ కార్యాలయంలోనే సమీక్ష నిర్వహించారు. భూములకు సంబంధించిన వివరాలను సేకరించినట్లు తెలిసింది. ఎర్రవల్లి సర్వే నెంబర్ 325లో అధికారులు సర్వేను చేపట్టారని తెలుసుకున్న గ్రామస్థులు అక్కడకు వచ్చి కేసీఆర్‌కు అనుకూలంగా నినాదాలు చేశారు. గత 50 ఏళ్లుగా తమ తండ్రులు, తాము ఈ భూమిలో వ్యవసాయం చేసుకుని బతుకుతున్నామని, ఈ భూముల్లో 200 దళిత కుటుంబాలే వ్యవసాయం చేస్తున్నాయని, అన్యాక్రాంతం అవలేదని, అనవసరంగా లేనిపోని ఇబ్బందులు పెట్టవద్దని అధికారులను వేడుకున్నారు. సర్వే నెంబర్ 325లో 50 ఎకరాల భూమి సాగుకు పనికి రానిదిగా ఉంటే గత ప్రభుత్వ హయాంలో చదును చేసి పంటకు అనుకూలంగా చేశారని, ఇప్పుడు తాము ఆయా పంటలను సాగు చేసుకుని జీవిస్తున్నామని రైతులు తెలిపారు.

### రేపటి నుంచి పూర్తి స్థాయి సర్వే

రెవెన్యూ యంత్రాంగం మొదటి రోజు ఎర్రవల్లిలోని 325లో గల భూముల వివరాలు, భూముల స్వభావం, ప్రస్తుతం సాగు చేస్తున్న రైతుల వివరాలతో పాటు కేసీఆర్ కుటుంబ సభ్యుల పేర్ల మీద ఉన్న భూముల వివరాలను పరిశీలించినట్లు తెలుస్తోంది. శుక్రవారం నుంచి పూర్తి స్థాయిలో సర్వే చేపట్టి నిజానిజాలను వెలికి తీయనున్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. ఎర్రవల్లి గ్రామస్థులు సర్వేను అడ్డుకునే ప్రయత్నాలు చేస్తారన్న అనుమానాలున్న నేపథ్యంలో పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసే అంశాన్ని అధికారులు పరిశీలిస్తున్నారు. పలువురు బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున ఎర్రవల్లికి వెళ్లి, అక్కడి రైతులతో మాట్లాడినట్లు తెలుస్తోంది. అధికారులు, బీఆర్ఎస్ నాయకుల కంటే ఫాంహౌజ్ వద్ద మీడియా హడావిడే ఎక్కువగా కనిపించింది.

### గజ్వేల్ కలెక్టరేట్‌కు వచ్చి విచారిస్తాం

హైదరాబాద్: ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో 295 ఎకరాలు, వెంకటాపురం-ఎర్రవల్లి మధ్య మరో 300 ఎకరాలు కేసీఆర్ కుటుంబం కబ్జాలో ఉందని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శాసనసభలో ఈ విషయాన్ని ధ్రువీకరించారని, కేసీఆర్ కుటుంబానికి ఇంత భూమి ఎలా వచ్చిందో చెప్పాలని నిలదీశారు. ఈ భూమి ఎక్కడిది? మీ తాతలిచ్చారా? అని కేసీఆర్‌ను ప్రశ్నించారు. ఆ భూములు పేదలకు కేటీఆర్, హరీశ్‌లు పంచుతారో తమను పంచమంటారో తేల్చుకోవాలని డిమాండ్ చేశారు. చామల గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్ భూములపై కలెక్టర్ ఆఫీసులో ఎంపీలంతా కలిసి కూర్చొని విచారణ చేస్తామని ప్రకటించారు. జన్వాడలో 111 పరిధిలో ఉన్న సత్యం రామలింగరాజు భూములు కేటీఆర్ కుటుంబం పేరు మీదకు ఎందుకు వచ్చాయో చెప్పాలని ప్రశ్నించారు. ఈడీ అటాచ్ చేసిన భూములు కేటీఆర్ పేరు మీదకు ఎలా వచ్చాయో చెప్పాలని అడిగారు. ఉద్యమ సమయంలో తెలంగాణకు కేవలం కాపలా కుక్కను, నా కుటుంబానికి పదవులు అక్కర్లేదు అని ప్రకటించిన కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రాన్ని తన కుటుంబం చేతుల్లో పెట్టాడన్నారు.



# తమిళ ప్రభుత్వంపై 'సుప్రీం' ప్రశ్నలవర్షం

**మీ ఆలోచనా విధానాన్ని మార్చుకోండి.. హిందీ బోధన ఉండకూడదంటే ఎలా?**

### తమిళనాడు సర్కార్‌ను నిలదీసిన సుప్రీంకోర్టు

**చెన్నై:** నవోదయ పాఠశాలల్ని అడ్డుకోవడమేంటని సుప్రీంకోర్టు తమిళనాడు ప్రభుత్వాన్ని నిలదీసింది. ప్రభుత్వ ఆలోచనా విధానాన్ని మార్చుకోవాలని సూచించింది. తమిళనాడు గడ్డపై హిందీని బోధించకూడదనే వైఖరి ఉండకూడదని, నవోదయ పాఠశాలల ఏర్పాటు రాష్ట్ర విధానానికి విరుద్ధం కాదని వ్యాఖ్యానించింది. భాషా విధానంపై కేంద్రంతో కూలంకషంగా చర్చించాలని హితవు పలికింది. నవోదయ పాఠశాలల ఏర్పాటు కోసం భూములను గుర్తించడానికి మరో మూడు నెలల పాటు గడువు ఇస్తామని, ఆ లోపు ప్రతి జిల్లాలోనూ భూముల్ని గుర్తించాల్సిందేనని స్పష్టం చేసింది. తమిళనాట ప్రభుత్వం మారినందున, ఆలోచనా విధానంలో కూడా మార్పు వస్తుందని ఆశిస్తున్నట్లు స్పష్టం చేసింది. 'నవోదయ పాఠశాలల ఏర్పాటును వ్యతిరేకించడానికి కారణమేంటి? హిందీని బలవంతంగా రుద్దుతారన్న భావనేనా? నవోదయ పాఠశాలల విషయంలో తమిళనాడు ప్రభుత్వం తన వైఖరి మార్చుకోవాలి. తమిళనాడు ప్రభుత్వం, కేంద్రప్రభుత్వం కూర్చొని చర్చించి ఒక నిర్ణయానికి రావాల్సివుంది' అని ధర్మాసనం సూచించింది. తమిళనాట నవోదయ పాఠశాలల ఏర్పాటును వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్‌పై గురువారం విచారణ చేపట్టిన జస్టిస్ పీవీ నాగరత్న నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ మేరకు స్పష్టం చేసింది. విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫు న్యాయవాది జైదీప్ గుప్తా వాదనలు వినిపిస్తూ.. తమిళనాట తగినన్ని పాఠశాలలు ఉన్నాయని, రాష్ట్రంలో హిందీ నేర్చుకోవడంపై ఎలాంటి నిషేధం లేదని వివరించారు. ప్రతి రాష్ట్రానికి దాని సొంత విద్యా విధానం ఉంటుందని, నవోదయ పాఠశాలలు రాష్ట్ర విద్యా విధానానికి విరుద్ధంగా ఉన్నాయని అన్నారు. ఇది ప్రభుత్వ విధానానికి సంబంధించిన సమస్య అని, హిందీని బలవంతంగా రుద్దడమే ఏకైక కారణం కాదని వాదించారు. ఆర్థిక సమస్యలు కూడా వున్నాయని వివరించారు. అందువల్ల నవోదయ పాఠశాలలు ఏర్పాటు చేయాలని ఆదేశించరాదని అభ్యర్థించారు. దీనిపై ధర్మాసనం తీవ్రంగా స్పందించింది.

# సెమీకాన్‌లో లక్ష ఉద్యోగాలు

### లక్ష మందికి ఉద్యోగావకాశాలు.. కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్

**న్యూఢిల్లీ:** దేశంలో సెమీకండక్టర్ల తయారీని ప్రోత్సహించేందుకు ఈ ఏడాది జూలై లో ప్రకటించిన 'సెమీకాన్ 2.0' పథకం ద్వారా పెద్దఎత్తున పెట్టుబడులు ఆకర్షించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. గురువారం ఢిల్లీలో ప్రారంభమైన సెమీకాన్ ఇండియా, 2026 సదస్సులోనే దీనికి సంబంధించి 1,100 కోట్ల డాలర్ల నుంచి 1,200 కోట్ల డాలర్ల (సుమారు రూ.1.05 లక్షల కోట్ల నుంచి రూ.1.15 లక్షల కోట్లు) పెట్టుబడుల ఒప్పందం కుదిరే అవకాశం ఉందని కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. సెమీకండక్టర్ చిప్స్, యంత్ర పరికరాల తయారీ, లోహాలు, గ్యాసెస్, రసాయనాలు, అసెంబ్లీ, టెస్టింగ్, మార్కింగ్, ప్యాకేజింగ్ యూనిట్ల రూపం లో ఈ పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందన్నారు. వాటాదారులు, డైరెక్టర్ల బోర్డు ల ఆమోదం లభించిన వెంటనే కంపెనీలు ఈ విషయం ప్రకటిస్తాయన్నారు. సెమీకాన్ ద్వారా లక్ష మందికి ఉద్యోగావకాశాలు కూడా ఏర్పడే అవకాశం ఉందన్నారు.

### ప్రపంచ తయారీ కేంద్రంగా భారత్

ప్రపంచ సెమీకండక్టర్ల రంగానికి భారత్ విశ్వసనీయమైన ప్రత్యామ్నాయ తయారీ కేంద్రంగా ఎదగాలని ప్రధాని నరేంద్ర మోదీ కోరారు. ఇందుకు అవసరమైన అన్ని చర్యలను తమ ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. భారత్‌లో తయారైన చిప్స్ ప్రస్తుతం దేశ, విదేశాల్లోని కస్టమర్లకు అందుబాటులోకి వస్తున్న విషయాన్ని ప్రధాని గుర్తు చేశారు.

# 5 నిమిషాల్లోనే 80 మంది భారతీయ ఉద్యోగుల తొలగింపు

### అమెరికాలో బ్యాంకు నిర్ణయం

**న్యూఢిల్లీ :** అమెరికాలో సాధారణంగా సాయంత్రం షిఫ్టులో పనిచేసే ఉద్యోగులకు గూగుల్ మీట్‌తో విధులు ముగుస్తాయి. కానీ అమెరికాలోని ఓ బ్యాంకులో పనిచేసే 80 మంది భారతీయ ఉద్యోగులకు ఓ గూగుల్ మీట్ విషాదాన్ని నింపింది. కేవలం అయిదంటే అయిదు నిమిషాల వ్యవధిలో వారందర్నీ మూకుమ్మడిగా ఉద్యోగం నుంచి తొలగించారు. కస్టమర్ సర్వీసు విభాగానికి చెందిన వారు సాయంత్రం 6.30 షిఫ్టులో పనిచేస్తుంటారు. ఆ రోజున వారిని వర్క్ ఫ్రం హోం చేయాలని సంబంధిత అధికార్లు సూచించారు. రాత్రి 9.30కి గూగుల్ మీట్ ఉందని చెప్పారు. ఏదో రొటీన్ మీటింగ్ అని అనుకుంటే మొత్తం 80 మందిని తొలగిస్తున్నట్టు ప్రకటించారు. భారతీయ బృందం పనితీరు ఆశించినంతగా లేనందునే తొలగించినట్టు తెలిపారు.

# యువతిపై రైల్వేపోలీసుల గ్యాంగ్ రేప్

### ఇద్దరు రైల్వే పోలీసులు సహా.. ఆరుగురిపై కేసు నమోదు

**బళ్లారి :** కుటుంబ సమస్యలతో నలిగిపోయి, దిక్కుతోచని స్థితిలో ఒంటరి ప్రయాణం ప్రారంభించిన యువతి(22) పట్ల కొందరు దారుణంగా ప్రవర్తించారు. పెళ్లి చేసుకుంటామని నమ్మించి లైంగిక దాడికి పాల్పడ్డారు. కర్ణాటక రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు తిప్పి, బెదిరించి, పదే పదే దారుణానికి ఒడిగట్టారు. వారి చెర నుంచి తప్పించుకుని, బస్సు ఎక్కిన ఆమె.. బోరున విలపిస్తుండటంతో తోటి ప్రయాణికుడు ఆరా తీసి.. డయల్ 112కు సమాచారం ఇచ్చాడు.

### వెయిటింగ్ హాల్‌లో మొదలై..

బాధితురాలు బెంగళూరు నుంచి రైలులో యాదగిరి చేరుకుని, అక్కడి వెయిటింగ్ హాల్‌లో ఉండగా, మల్లప్ప అనే వ్యక్తి పలకరించాడు. సాయం చేస్తానని, పెళ్లి చేసుకుంటానని నమ్మించి ఓ ఇంటికి తీసుకెళ్లాడు. అక్కడ బలవంతంగా లైంగిక దాడి చేశాడు. ఆ తర్వాత శరణప్ప అనే రైల్వే పోలీసు, మరో పేరు తెలియని రైల్వే పోలీసు అక్కడికి చేరుకుని బాధితురాలిని భయపెట్టి లైంగిక దాడి చేశారు. అనంతరం మల్లప్ప ఆమెను తిరిగి రైల్వేస్టేషన్‌లో వదిలేశాడు. అక్కడికి మహేశ్ అనే వ్యక్తి వచ్చి ఆమెను కలిశాడు. బస్టాండు సమీపంలోని ఓ లాడ్జికి తీసుకెళ్లి అత్యాచారం చేశాడు.




# చిరస్మరణీయంగా విమోచన వీరుల త్యాగాలు

**హైదరాబాద్ విమోచన పోరాటం.. ప్రజా ఉద్యమం**

**విమోచన దినోత్సవ వేడుకలో ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్**

**విమోచన వీరుల త్యాగాలు చిరస్మరణీయం: గవర్నర్ శుక్లా**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసేందుకు చేపట్టిన 'ఆపరేషన్ పోలో' ఒక అద్భుతమని ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవతో పలు సంస్థానాలు ఆనాడు భారత్‌లో విలీనమయ్యాయని, హైదరాబాద్ సంస్థానం విలీనానికి నిజాం రాజు నిరాకరించడంతో 'ఆపరేషన్ పోలో' పేరిట సైనిక చర్య చేపట్టారని గుర్తుచేశారు. హైదరాబాద్ విమోచన దినోత్సవం సందర్భంగా గురువారం పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన ప్రత్యేక వేడుకలకు రాధాకృష్ణన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సర్దార్ పటేల్ విగ్రహానికి, వార్ మెమోరియల్ స్థూపం వద్ద యుద్ధ వీరులకు నివాళులర్పించారు. కేంద్ర సాయుధ బలగాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. 'రాంజీ గోండు, కుమ్రంభీం, తుర్రేబాజ్‌ఖాన్ వంటి వారి త్యాగాల వల్లే తెలంగాణకు స్వాతంత్ర్యం వచ్చింది. హైదరాబాద్ విమోచనం కోసం పోరాడిన వీరులను స్మరించుకునేందుకు 2022 నుంచి కేంద్ర ప్రభుత్వం హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తోంది. హైదరాబాద్ విమోచన పోరాటం ఒక ప్రజా ఉద్యమం.. విద్యార్థులు, మేధావులు, రచయితలు, సామాజిక కార్యకర్తలు, రైతులు, సామాన్య పౌరులు కూడా ఇందులో పాల్గొన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు లేదా ప్రముఖ వ్యక్తులు మాత్రమే చరిత్రను లిఖించరు.. సామాన్యుల త్యాగాలు కూడా చరిత్రను నిర్మిస్తాయ'న్నారు. అసాధ్యమనుకున్న హైదరాబాద్ సంస్థాన విలీనాన్ని సర్దార్ పటేల్ సుసాధ్యం చేశారని కొనియాడారు. 'రాజకీయ విలీనం భూభాగాలను ఏకం చేస్తే రాజ్యాంగ ప్రజాస్వామ్యం ప్రజలను ఏకం చేస్తుంది. ప్రతి భారతీయుడికీ సమాన హక్కులు, సమాన గౌరవం, సమాన అవకాశాలు లభించినప్పుడే జాతీయ ఐక్యత మరింత బలపడుతుంద'న్నారు. భారత్ ఎప్పటికీ ఒక్కటేనని, దేశ ప్రజలు ఐక్యంగా ముందుకు సాగడమే సర్దార్ పటేల్‌కు నిజమైన నివాళి' అని చెప్పారు. 'నక్సల్‌రహిత భారత్.. ప్రధాని మోదీ లక్ష్యమని, ఇందులో కేంద్ర బలగాల పాత్ర ప్రశంసనీయమన్నారు. దేశంలో వామపక్ష తీవ్రవాదం అంతమైందని పేర్కొన్నారు. విమోచన వీరుల త్యాగాలు చిరస్మరణీయమని రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా అన్నారు. 'హైదరాబాద్ విమోచన దినం కేవలం చారిత్రక ఘట్టాన్ని గుర్తుచేసుకునే రోజే కాదు.. ఐక్యత, సమగ్రత, ప్రజాస్వామ్య విలువల పట్ల మన నిబద్ధతను చాటే రోజు కూడా' అని పేర్కొన్నారు. విమోచన వీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని శక్తిమంతమైన, సుసంపన్నమైన తెలంగాణ నిర్మాణానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌కు జోధ్‌పూర్‌కు విడదీయరాని బంధం ఉందని కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అన్నారు. 'ప్రత్యేక తెలంగాణ ఉద్యమకాలంలో ఒక పవిత్రమైన సామూహిక వాగ్దానం చేశాం. సెప్టెంబరు 17ను అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవంగా జరుపుకోవాలని నిర్ణయించుకున్నాం. గత పా లకులు ఓటు బ్యాంకు రాజకీయాలతో ఈ చారిత్రక అధ్యాయాన్ని పక్కనబెట్టార'ని ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు.

**నిజాం మంచివాడైతే కొమ్రంభీం, ఐలమ్మ ఎందుకు తిరుగుబాటు చేశారు?: కిషన్‌రెడ్డి**

నిజాం మంచివాడైతే కొమ్రంభీం, చాకలి ఐలమ్మ, వందేమాతరం రాంచందర్‌రావు, భాగ్యరెడ్డి వర్మ, దొడ్డి కొమురయ్య, వంటి వారు ఎందుకు తిరుగుబాటు చేశారని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జీ కిషన్ రెడ్డి... సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. రజాకార్ల కిరాతకాల నుంచి రక్షణ కోసం పల్లెల్లో బురుజులు ఎందుకు కట్టుకున్నారన్నారు. అసెంబ్లీ వేదికగా నిజాంను కీర్తించిన రేవంత్ రెడ్డి తెలంగాణ సమాజానికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 'ఓటు బ్యాంకు దాహంతో, మజ్లిస్ పార్టీకి కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు సాగిలపడ్డాయి. నిజాం నిరంకుశత్వాన్ని గొప్ప పాలనగా చిత్రీకరిస్తున్నాయ'ని విమర్శించారు.

# పోలీసు రిక్రూట్‌మెంట్ పరీక్షల తేదీలు ప్రకటించిన బోర్డు

**ఎస్ఐ ప్రిలిమ్స్ నవంబర్ 29న**

**కానిస్టేబుల్ రాత పరీక్ష డిసెంబర్ 20న**

**పది ఉమ్మడి జిల్లాల్లో రాత పరీక్ష కేంద్రాలు**

**7,437 పోస్టులకు 5.77లక్షల దరఖాస్తులు**

**4.29 లక్షల మంది అభ్యర్థులు**

**ముగిసిన ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియ**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** పోలీసు ఉద్యోగాల భర్తీకి నిర్వహించే రాతపరీక్ష తేదీలను పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు చైర్మన్ వి.వి. శ్రీనివాసరావు వెల్లడించారు. ఎస్ఐ సివిల్ తత్సమాన పోస్టులకు నవంబర్ 29న, కానిస్టేబుల్ స్థాయి పోస్టులకు డిసెంబర్ 20న పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. పోలీసు, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్, అగ్నిమాపక, జైళ్ల శాఖల్లో 7,437 పోస్టుల భర్తీకి సంబంధించి ఈ ఏడాది జూలై 29న నాలుగు నోటిఫికేషన్లు జారీ చేశారు. అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకునే ప్రక్రియ ముగిసిపోవడంతో పరీక్ష తేదీలను రిక్రూట్‌మెంట్ బోర్డు ప్రకటించింది. ఎస్ఐ, ఏఎస్ఐ స్థాయి పోస్టులు 298, కానిస్టేబుల్ స్థాయి పోస్టులు 7,139 కాగా, ఇందులో ఐదువేల పోస్టులు పోలీసుశాఖకు సంబంధించినవే. గత నెల 19 నుంచి ఈనెల 16వ తేదీ వరకు ఆన్‌లైన్ దరఖాస్తులను స్వీకరించారు. 4.29 లక్షల మంది అభ్యర్థులు 5,77,064 దరఖాస్తులు సమర్పించారని, ఒకే పోస్టుకు దరఖాస్తు చేసిన వారు 68.45శాతం కాగా, రెండు పోస్టులకు దరఖాస్తు చేసిన వారు 28.88శాతం ఉన్నారని పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు వివరించింది. మొత్తం దరఖాస్తుల్లో బీసీ అభ్యర్థులవి అత్యధికంగా 49.19శాతం ఉన్నాయని, ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులవి 43.60శాతం ఉన్నాయని, ఓసీ అభ్యర్థులు 7.20శాతం, ఇతర రాష్ట్రాల వారు 3.45శాతం ఉన్నారని బోర్డు అధికారులు వివరించారు. మొత్తం దరఖాస్తుల్లో మహిళలవి 1,46,220(25.33 శాతం) ఉన్నాయని, పురుషులవి 4,30,844 (74.66శాతం) అని, ఆధార్ ఫేస్ అథెంటికేషన్‌ను ఇంకా 2.6శాతం మంది పూర్తి చేయలేదని, వారికి ఈనెల 30వ తేదీ వరకు గడువు ఇస్తున్నామని బోర్డు చైర్మన్ శ్రీనివాసరావు తెలిపారు. ఎస్ఐ పరీక్షలను తెలంగాణలోని పది ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో నిర్వహిస్తామని, కానిస్టేబుల్ పరీక్షలను పది ఉమ్మడి జిల్లా కేంద్రాలతో పాటు 15 నుంచి 18 కేంద్రాల్లో నిర్వహించే అవకాశం ఉందని వివరించారు.

# ప్రపంచ నమ్మికకు ప్రతీక 'భారత్'

**భారత్ పైనే ఇప్పుడు ప్రపంచం విశ్వాసం**

**అంతర్జాతీయ ఏకాభిప్రాయానికి నిదర్శనం**

**భారత్ పైనే ప్రపంచానికి ఉన్న నమ్మికకు ప్రతీక**

**సెమీకండక్టర్ రంగంలో ఎంతో పురోగతి**

**ప్రపంచ మార్కెట్లకు చేరుతున్న మన సెమీకండక్టర్లు**

**కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకువెళ్లాలి**

**సెమీకాన్ అభివృద్ధి ఇండియా 2026**

**ప్రారంభ ప్రసంగంలో ప్రధాని నరేంద్ర మోడీ**



**న్యూఢిల్లీ:** ఒకవైపు భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందుతుంటే, మరోవైపు భారతదేశంపై ప్రపంచ విశ్వాసం కూడా పెరుగుతోంది అని మోడీ వ్యాఖ్యానించారు. భారతదేశం ఆతిథ్యం ఇచ్చిన ఇటీవల ముగిసిన బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలో సాధించిన దౌత్య విజయాన్ని గుర్తుచేసుకుంటూ.. న్యూఢిల్లీ ప్రకటనను ఏకగ్రీవంగా ఆమోదించడం అంతర్జాతీయ ఏకాభిప్రాయానికి నిదర్శనమని ప్రధాన మంత్రి పేర్కొన్నారు. ఈ చారిత్రాత్మక దౌత్య విజయం, దేశంపై ప్రపంచ సమాజానికి ఉన్న అచంచలమైన విశ్వాసాన్ని ధృవీకరిస్తుందని ఆయన నొక్కిచెప్పారు. ఇది భారతదేశంపై ప్రపంచానికి ఉన్న నమ్మకానికి మరో ప్రధాన నిదర్శనమని మోడీ పేర్కొన్నారు. దేశ రాజధాని నగరం ఢిల్లీలోని యశోభూమి కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహించిన సెమీకాన్ ఇండియా-2026ను ప్రధాని నరేంద్ర మోడీ గురువారం ప్రారంభించారు. సెప్టెంబర్ 19 వరకు మూడు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో ప్రపం చ సెమీకండక్టర్ రంగానికి చెందిన సంస్థలు, పరిశ్రమ ప్రతిని ధులు, నిపుణులు, స్టార్టప్లు, విద్యార్థులు పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా సెమీకాన్ ఇండియా ఐదో ఎడిషన్లో భారత్ సెమీకండక్టర్ రంగంలో సాధించిన పురోగతిని మోడీ వివరిం చారు. సెమికాన్ ఇండియా ప్రారంభోత్సవానికీ, విశ్వకర్మ దివస్ కు మధ్య బలమైన పోలికను చూపుతూ, ప్రధానమంత్రి దేశం శతాబ్దాల నాటి నిర్మాణ, సృజనాత్మక వారసత్వాన్ని గౌరవించారు. సాంప్రదాయ సృజనాత్మక శక్తి, 21వ శతాబ్దపు సాంకేతికత, దార్శనికతతో మేళవించడమనేది ఒక అద్భు తమైన యాదృచ్ఛికమని పేర్కొన్నారు. ఆత్మనిర్భర భారత్కు, వికసిత్ భారత్ కు ఇదే మన స్ఫూర్తి అని మోడీ ఉద్ఘాటించారు. 2022లో జరిగిన తొలి ఎడిషన్లో విధానాలపై చర్చ జరిగితే, ఆ తర్వాత ప్రాజెక్టులు, పైలట్ లైన్లు, టెస్ట్ చిప్ల దశలకు భారత్ చేరుకుందని తెలిపారు, ప్రస్తుతం దేశంలో తయారవుతున్న చిప్లు భారత్లో పాటు ప్రపంచ మార్కెట్లలోని వినియోగ దారులకు చేరడం ప్రారంభమైందని చెప్పారు. మొహాలి. సూ రతి మరో రెండు ప్లాంట్లలో వాణిజ్య ఉత్పత్తి ప్రారంభమవుతోందని వెల్లడించారు. సెమీకండక్టర్ రంగంలో పరిశోధన, డిజైన్, తయారీ, ప్యాకేజింగ్, టెస్టింగ్, సరఫరా వ్యవస్థలను సమగ్రంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని మోడీ పేర్కొన్నారు. యువత, పరిశ్రమలు దేశంలో పరిశోధన, అభి వృద్ధి కార్యక్రమాలను మరింతగా ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

భారత్ను సెమీకండక్టర్ పరిశ్రమకు ప్రధాన తయారీ కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. గత 15 సంవత్సరాల్లో దేశం సాధించిన వేగవంతమైన పురోగతిని నొక్కిచెబుతూ, గ్లోబల్ ఫిన్టెక్ ఫెస్ట్ సమ్మిళిత ఆర్థిక వ్యవస్థపై చర్చలు, 3,000 కిలోమీటర్ల ప్రత్యేక సరుకు రవాణా కారిడారీను ప్రారంభించడం, 7.8 శాతం బలమైన త్రైమాసిక జీడీపీ వృద్ధి వంటి ప్రధా న మైలురాళ్లను ప్రధాని మోడీ పేర్కొన్నారు. దేశం యొక్క పెరుగుతున్న ఆర్థిక విశ్వసనీయతకు నిదర్శనంగా, ఇటీవల జపాన్ క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ సార్వ భౌమ రేటింగ్ను ఉన్నతి కరించడాన్ని కూడా ఆయన హైలైట్ చేశారు. ఈ కార్యక్రమా నికి 52 దేశాల నుంచి 600కు పైగా సంస్థలు, ప్రతినిధులు హాజరవుతున్నారు. ఈ ఏడాది సెమీకాన్ ఇండియా థీమ్ సిలికాన్ టు సిస్టమ్స్: బిల్డింగ్ ది ఎకో సిస్టమ్లో ఉంది. సెమీకం డక్టర్ రంగంలోని మొత్తం వాల్యూ కేసు ప్రజలకు పరిచు యం చేసేందుకు శాండ్ టూ సిలికాన్ లూ సిస్టమ్స్ పేరిట స్పెషల్ ఎక్స్పీరియన్స్ షోను ఏర్పాటుచేశారు.


# దిశా సాలియన్ మృతి కేసు

**ఆదిత్య ఠాక్రేకు రూ.500 కోట్ల లీగల్ నోటీసు!**

ముంబై, సెప్టెంబరు 17: దివంగత బాలీవుడ్ నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ మాజీ మేనేజర్ దిశా సాలియన్ అనుమానాస్పద మృతి కేసులో మహారాష్ట్ర మాజీ మంత్రి, శివసేన(యూబీటీ) నేత ఆదిత్య ఠాక్రేకు రూ. 500 కోట్ల లీగల్ నోటీసు జారీ అయింది. ఆయనతో పాటు ఎన్‌సీపీనేత, మాజీ హోంమంత్రి అనిల్ దేశ్‌ముఖ్‌కు కూడా నోటీసులు అందాయి. కుమార్తె మరణంపై తాను చేస్తున్న న్యాయపోరాటాన్ని రాజకీయ ప్రేరేపిత చర్యగా చిత్రీకరించేందుకు ప్రయత్నించారని, తప్పుడు ఆరోపణలతో ఇద్దరు నేతలు తన ప్రతిష్ఠ దిగజార్చారని ఆరోపిస్తూ దిశా సాలియన్ తండ్రి సతీశ్ నష్టపరిహారం కోరారు. తనకు క్షమాపణలు చెబుతూ అన్ని ప్రధాన పత్రికలు, డిజిటల్ మీడియా వేదికల్లో ప్రకటనలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2020 జూన్ 8న ముంబైలోని ఓ భవనం పైనుంచి పడి దిశా సాలియన్ మృతి చెందిన సంగతి తెలిసిందే. తొలుత ఇందులో ఎలాంటి నేరకోణం లేదని చెప్పిన దిశ తండ్రి, ఘటనపై సమగ్ర దర్యాప్తు జరపాలని కోరుతూ ఇటీవల బాంబే హైకోర్టును ఆశ్రయించారు. ముఖ్యంగా ఆదిత్య ఠాక్రే, నటులు సూరజ్ పంచోలి, డినో మోరియాలతో పాటు పలువురు ప్రముఖులపై వచ్చిన ఆరోపణలపై విచారణ జరపాలని విజ్ఞప్తి చేశారు. ఈ పరిణామాలతో దాదాపు ఆరేళ్ల తర్వాత ఈ కేసు దర్యాప్తు చేపట్టిన సీబీఐ.. ఆదిత్యఠాక్రే పాత్రపై విచారణ అవసరమని ఎఫ్ఐఆర్‌లో పేర్కొంది. కాగా, ఈ ఆరోపణలపై ఆదిత్యఠాక్రే స్పందిస్తూ.. తనకు దిశా సాలియన్‌తో ఎలాంటి పరిచయం లేదని స్పష్టం చేశారు.

# గ్రీన్‌కార్డు దరఖాస్తుదారులపై మరో పిడుగు!

**నేటినుంచి కొత్త 'పబ్లిక్ చార్జ్' నిబంధన అమలులోకి**




**న్యూఢిల్లీ :** అమెరికాలో శాశ్వత నివాసం కోరుకొనే భారతీయుల కష్టాలు మరింత పెరగనున్నాయి. ఈ నెల 18 నుంచి అమలులోకి రానున్న నూతన విధానం ప్రకారం గ్రీన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకొనేవారి ఆర్థిక స్థితిని అధికారులు మరింత నిశితంగా పరిశీలించనున్నారు. భవిష్యత్తులో వారు ప్రభుత్వం అందించే ఆర్థిక సాయం లేదా సంక్షేమ పథకాలపై ఆధారపడే అవకాశం ఉందా? అనే అంశాన్ని ప్రధానంగా అంచనా వేస్తారు. అమెరికాలో శాశ్వత నివాసం కోసం నిరీక్షించేవారిలో భారతీయులే అధికంగా ఉన్న నేపథ్యంలో తాజా నిబంధనలు వీరిపై తీవ్ర ప్రభావం చూపుతుందన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

# టాటా గ్రూపులో టారెత్తించిన ట్రస్టీ

**చంద్రశేఖరన్‌ను మరో ఐదేళ్లు చైర్మన్‌గా నియమించిన టాటా సన్స్ బోర్డు**

**కంపెనీ షేర్ల లిస్టింగ్‌కు సైతం ఆమోదం**

**ఆ తీర్మానం చెల్లదంటున్న టాటా ట్రస్టులు**

**కోర్టును ఆశ్రయించనున్న నోయల్ టాటా!?**

**ముంబై:** దేశంలో అతిపెద్ద వ్యాపార సామ్రాజ్యమైన టాటా గ్రూప్‌లో ముసలం ముదురుతోంది. గ్రూప్ హోల్డింగ్ కంపెనీ టాటా సన్స్, దాని ప్రమోటర్లైన టాటా ట్రస్టుల మధ్య ఏడాదికి పైగా కొనసాగుతున్న విభేదాలు పతాక స్థాయికి చేరుకున్నాయి. గురువారం ముంబైలోని టాటా సన్స్ ప్రధాన కార్యాలయం (బాంబే హౌస్)లో దాదాపు 3 గంటల పాటు సమావేశమైన కంపెనీ బోర్డు సభ్యులు తీసుకున్న అనూహ్య నిర్ణయాలే ఇందుకు కారణం. టాటా సన్స్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా పునర్నియామకాన్ని కోరుకోవడం లేదని ఇదివరకే ప్రకటించిన నటరాజన్ చంద్రశేఖరన్‌కు కంపెనీ బోర్డు మరో ఐదేళ్లు సారథ్య బాధ్యతలు కట్టబెట్టింది. చంద్రను అభ్యర్థించి, ఒప్పిం చి మరీ మూడోసారి చైర్మన్‌గా నియమించింది. అంతేకాదు, ఆర్‌బీఐ మార్గదర్శకాలకు అనుగుణం గా కంపెనీ షేర్లను మార్కెట్లో నమోదు చేయాలని కూడా బోర్డు నిర్ణయించింది. అయితే, టాటా ట్రస్టుల చైర్మన్, టాటా సన్స్ బోర్డు సభ్యుల్లో ఒకరైన నోయల్ టాటా ఈ రెండు నిర్ణయాలను వ్యతిరేకిస్తున్నారు. బోర్డు సమావేశంలో చంద్రను చైర్మన్‌గా పునర్ నియమించాలన్న తీర్మానానికి వ్యతిరేకంగా నోయల్ ఓటు వేశారు. అయితే, మెజారిటీ (నలుగురు) సభ్యుల అనుకూల ఓటింగ్‌తో ఈ తీర్మానానికి ఆమోదం లభించింది. కానీ, ఈ తీర్మానం చట్ట విరుద్ధమని, చెల్లుబాటు కాదంటూ నోయల్ సారథ్యంలోని టాటా ట్రస్టులు వెం టనే ప్రకటన విడుదల చేశాయి. కాగా బోర్డు తాజా నిర్ణయాలను నోయల్ కోర్టులో సవాలు చేసే అవకాశముంది.

**టాటా ట్రస్టులు చెబుతున్న కారణమిది..**

చంద్రశేఖరన్‌ను మూడోసారిగా చైర్మన్‌గా నియమిస్తూ టాటా సన్స్ బోర్డు తీసుకున్న నిర్ణయాన్ని నోయల్ నేతృత్వంలోని టాటా ట్రస్టులు వ్యతిరేకించాయి. చైర్మన్‌గా పునర్నియామకం కోరుకోవట్లేదని ఈ ఆగస్టులో చంద్ర చేసిన ప్రకటన ఆయన సొంత నిర్ణయమని, అందులో బోర్డు ప్రమేయం లేదన్నాయి. చంద్ర నిర్ణయాన్ని అంగీకరించడంతోపాటు టాటా సన్స్ ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ (ఏఓఏ) ప్రకారంగా కొత్త చైర్మన్ నియామకం కోసం ప్రత్యేక కమిటీని సైతం ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపింది. అంతేకాదు, చంద్ర పునర్నియామకం కోసం ఓటింగ్ ద్వారా జరిగిన తీర్మానం చట్టబద్ధంగా చెల్లుబాటు కాదని కూడా టాటా ట్రస్టులు వాదిస్తున్నాయి. ఎందుకంటే, టాటా ట్రస్టుల తరఫున టాటా సన్స్ బోర్డులో నియమించిన ఇద్దరు డైరెక్టర్లు సానుకూలంగా ఓటు వేస్తేనే తీర్మానం చెల్లుబాటు అవుతుందన్నది నోయల్ వాదన. టాటా ట్రస్టులు నామినేట్ చేసిన బోర్డు సభ్యుల్లో ఒకరైన నోయల్ టాటా పునర్ నియామకాన్ని వ్యతిరేకించగా.. మరో సభ్యుడు వేణు శ్రీనివాసన్ మాత్రం అనుకూలంగా ఓటు వేశారు. ఈ విషయంపై తమ వాదనను బలపరుస్తున్న సుప్రీంకోర్టు



మాజీ ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ అభిప్రాయాన్ని కూడా టాటా సన్స్‌కు బోర్డుకు నోయల్ సమర్పించడం జరిగిందని, కానీ బోర్డు ఆ అభిప్రాయాన్ని పట్టించుకోలేదని టాటా ట్రస్టులు తమ ప్రకటనలో పేర్కొన్నాయి.

**వేణు శ్రీనివాసన్‌ను అడ్డుకునే ప్రయత్నం**

చంద్ర పునర్ నియామకం కోసం జరిగిన ఓటింగ్‌తో పాటు టాటా సన్స్ లిస్టింగ్‌పై నిర్ణయంతో పాలుపంచుకోవద్దని వేణు శ్రీనివాసన్‌ను టాటా ట్రస్టులు బుధవారమే కోరాయి. అయితే, శ్రీనివాసన్ మాత్రం ట్రస్టుల నిర్దేశాలను తోసిపుచ్చి టాటా సన్స్ బోర్డు సమావేశంలో చంద్ర పునర్నియామకంతో పాటు లిస్టింగ్‌ను బలపరిచారు. కంపెనీ ప్రయోజనాల దృష్ట్యా నిర్ణయాలు తీసుకోవడం సభ్యుడిగా తన బాధ్యతని శ్రీనివాసన్ ట్రస్టులకు గట్టిగా జవాబిచ్చారు.

ప్రజా దీవెన
సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

# విద్యార్థులు దేశ భక్తిని పెంపోదుంచుకుని అమరవీరులను త్యాగాన్ని స్మరించుకోవాలి

వి.హనుమంతరావు.



**శాలిగౌరారం :** దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను నేటి విద్యార్థులు స్మరించుకోవాలని,వారి బాటలో నడిచి దేశభక్తిని పెంపొందించుకోవాలని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, మాజీ రాజ్యసభ సభ్యులు వి. హనుమంతరావు అన్నారు.నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం వల్లాల గ్రామంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా అయన నిర్మించిన అమర వీరుల స్మారక స్థూపం వద్ద నివాళులు అర్పించి జాతీయ జెండా ఎగుర వేశారు.ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశం లో హనుమంతరావు మాట్లాడుతూ వల్లాలలో నిజాం నిరంకుశ పాలనలో పది మంది విద్యార్థులు జెండా ఎగరేస్తే నిజాం సైనికులు కాల్చి చంపారని, వారి చరిత్ర తెలుసుకొని వాళ్ళ త్యాగాన్ని గుర్తుంచుకోవాలన్నారు.అందుకే నేను నా సొంత డబ్బుతో ఈ స్తూపాన్ని కట్టించాను. ప్రతి సంవత్సరం నేను వచ్చి జెండా ను ఎగుర వేసి నివాళులు అర్పిస్తానని నాకు వీలు కాక పోతే ఇక్కడి నాయకులు,విద్యార్థులే జెండా ఎగుర వేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ త్యాగాలను గౌరవిస్తుందనన్నారు.అనంతరం వల్లాల లో ప్రాణాలు కోల్పోయిన కుటుంబ సభ్యులను హనుమంతరావు సన్మానించారు.అమరవీరుల కుటుంబాలను ప్రభుత్వం గుర్తించి వారిని అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో శాసన మండలి డిప్యూటీ ఛైర్మెన్ నేతి విద్యాసాగర్, రాష్ట్ర నాయకులు దైదా రవీందర్, గ్రామ సర్పంచ్ భూపతి తిరుపతమ్మ–ఉపేందర్,ఉపసర్పంచ్ రాగి దావీద్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింత ధనంజయ్య, మార్కెట్ కమిటి ఛైర్మెన్ పాదూరి శంకర్ రెడ్డి,కట్టంగూర్ మాజీ జెడ్పిటిసి సుంకరబోయి నరసింహ జిల్లా కాంగ్రెస్ నాయకులు అన్నెబోయిన సుధాకర్,షేక్ ఇంతియాజ్ అహ్మద్ దండ అశోక్ రెడ్డి,భూపతి వెంకన్న,నోముల జనార్దన్,భూపతి అంజయ్య,పడాల రమేష్,పాఠశాల హెచ్ ఎం మధు వివిధ గ్రామాల సర్పంచులు నాయకులు పాల్గొన్నారు.


# విలీన దినమే.. విమోచన దినం కాదు.. బీజేపీ తప్పుడు చరిత్ర చెబుతోంది

వి. హనుమంతరావు ఫైర్...



**శాలిగౌరారం :** సెప్టెంబర్ 17ను బీజేపీ పార్టీ వక్రీకరించి "విమోచన దినం" పేరుతో ప్రజలకు తప్పుడు చరిత్ర చెబుతోందని, విలీన దినం కాదని.. విమోచన దీనమని తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు, ప్రభుత్వ బీసీ సంక్షేమ, అభివృద్ధి శాఖ సలహాదారు ,మాజీ రాజ్యసభ సభ్యులు వి. హనుమంతరావు మండిపడ్డారు. నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలం వల్లాల ప్రభుత్వ పాఠశాలలో జాతీయ జెండా ఎగుర వేసి అమరవీరుల స్థూపానికి గురువారం హనుమంతరావు నివాళులర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. 1948లో హైదరాబాద్ సంస్థానంతో పాటు అనేక రాజ సంస్థానాలు భారత్ లో విలీనం అయ్యాయని, అందుకే సెప్టెంబర్ 17ను "విలీన దినోత్సవం" గా జరుపుకుంటున్నామని స్పష్టం చేశారు. దీనిని బీజేపీ కావాలనే విమోచన దినంగా ప్రచారం చేస్తూ చరిత్రను వక్రీకరిస్తోందని ఆరోపించారు. 1948లో వల్లాల పాఠశాలలో 10 మంది విద్యార్థులు మువ్వన్నెల జెండా ఎగరవేసినందుకు నిజాం సైనికులు వారిని కాల్చి చంపారని, వారి త్యాగాన్ని స్మరిస్తూ తన సొంత ఖర్చుతో మూడేళ్ల క్రితం స్థూపాన్ని నిర్మించానని తెలిపారు. వల్లాల పాఠశాలను రూ.5 కోట్లతో ఆధునీకరించాలని, అమరులైన 10 మంది విద్యార్థుల కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇచ్చి గౌరవించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం లో శాసనమండలి మాజీ డిప్యూటీ స్పీకర్ నేతి విద్యాసాగర్, గ్రామ సర్పంచ్ భూపతి తిరుపతమ్మ–ఉపేందర్ కాంగ్రెస్ నాయకులు దైదా రవీందర్ పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



**శాలిగౌరారం :** ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శాలిగౌరారం మండలం లోని 18 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ చెక్కులు మంజూరయ్యాయి. లబ్ధిదారులు ఎమ్మెల్యే సామెల్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనే ధ్యేయంగా అన్ని వర్గాల సంక్షేమ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ముఖ్యంగా ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింత ధనుంజయ్య,మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్ రెడ్డి,మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు తోటకూరి పరుశురాములు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వేముల గోపినాథ్ నిమ్మల మధు ఉన్నారు.

# నల్లగొండకు కొత్త దిశ

## 'తెలంగాణ రైజింగ్-2047' వైపు వేగంగా అడుగులు

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కీలకవ్యాఖ్య



**ప్రజా దీవెన, నల్లగొండ :** చరిత్రలో పోరాటాల గడ్డగా నిలిచిన నల్ల గొండ.. ఇప్పుడు అభివృద్ధి, సంక్షే మం, ఆధునిక మౌలిక వసతు ల కు కొత్త చిరునామాగా రూపుది ద్దుకుంటోంది. సెప్టెంబర్ 17 తె లంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం వెయ్యి రో జుల పాలనను పూర్తి చేసుకుం టున్న వేళ.. జిల్లాలో చేపట్టిన ప లు అభివృద్ధి కార్యక్రమాలు భ వి ష్యత్ నల్లగొండకు కొత్త రూపాన్ని చూపిస్తున్నాయి.వ్యవసాయం నుంచి సాగునీటి వరకు.. రహ దారుల నుంచి డిజిటల్ భూ రికార్డుల వరకు.. విద్య, వైద్యం, మహిళా సాధికారత నుంచి సం క్షేమ పథకాల వరకు పలు రంగా ల్లో ప్రభుత్వం చేపట్టిన కార్యక్ర మాలు జిల్లాను సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నాయని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. తెలం గాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్స వం సందర్భంగా నల్గొండ పట్టణం లోని పోలీస్ ఫరేడ్ గ్రౌండ్ లో గురువారం జరిగిన కార్యక్రమం లో రాష్ట్ర రోడ్డు, భవనాలు, సిని మాటోగ్రఫీ శాఖ మంత్రి కోమ టి రెడ్డి వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా జి ల్లా కలెక్టర్ చంద్రశేఖర్, ఎస్పీ శర త్ చంద్ర పవర్ గార్లతో కలిసి పో లీసుల గౌరవ వందనం స్వీకరిం చారు. అనంతరం మంత్రి మా ట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర, నిజాం పాలనలో హైదరాబాద్ విముక్తి, తెలంగాణ సాయుధ పోరాటంలో నేలకొరిగి న అమరులు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథ కాలను వివరించారు. ఈ కార్య క్రమంలో ఎమ్మెల్సీ కేతావత్ శం కర్ నాయక్, నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి, జిల్లా గ్రం థాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ ఎం ఏ హాఫిజ్ ఖాన్, డిప్యూటీ మే యర్ మహమ్మద్ అష్రఫ్ అలీ అ మేర్ గార్లతో పాటు పొల్యూషన్ జిల్లా అధికార యంత్రాంగం పా ల్గొన్నారు. ఈ సందర్భంగా మం త్రి ప్రసంగం ఆయన మాటల్లోనే..

### డిజిటల్ భూ పరిపాలనకు కొత్త అడుగు

భూభారతి చట్టం అమలులో భా గంగా జిల్లాలో తొలి విడతగా 70 గ్రామాల్లో నోటిఫికేషన్ ప్రక్రియ ప్రా రంభ మైంది. ఇప్పటికే 40 గ్రామా ల్లో రీ–సర్వే చేపట్టగా.. 11 గ్రామా ల్లో 5,463.27 గుంటల భూమి సర్వే పూర్తయింది.భూభారతి పో ర్టల్‌కు వచ్చిన 1,60,517 దరఖాస్తుల్లో 99.21 శాతం సమస్యల ను పరిష్కరిం చినట్లు అధికారులు వెల్లడించారు. సాదాబైనా మా కింద వచ్చిన 27,123 దరఖాస్తు లకు కూడా పరిష్కారం లభించిం ది. మరోవైపు జిల్లాలో 89.54 శా తం ఓటర్ల డేటాను డిజిటలైజ్ చే సి, 13,57,618 మందితో ముసా యిదా ఓటరు జాబితాను రూ పొందించారు.

### రహదారులకు భారీ పెట్టుబడు లు

నల్లగొండలో రహదారి కనెక్టివి టీ ని మరింత మెరుగుపరిచేందుకు భారీ ప్రణాళికలు అమలవుతు న్నాయి. రాష్ట్రవ్యాప్తంగా రూ. 13,006.27 కోట్లతో 6,092 కి లోమీటర్ల మేర 441 రహదారుల అభివృద్ధికి చర్యలు చేపట్టారు. జిల్లాలో ఫేజ్--1 కింద రూ.1,4 57.66 కోట్లతో 532 కిలోమీటర్ల రహదారి పనులు కొనసాగుతు న్నాయి. నల్లగొండ పట్టణ ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారంగా రూ. 596 కోట్లతో బైపాస్ రోడ్డు నిర్మా ణం ప్రారంభమైంది. సెయింట్ అ ల్ఫోన్స్ పాఠశాల వద్ద విద్యార్థుల భద్రత కోసం ఫుట్ ఓవర్ బ్రిడ్జి ని ర్మాణం కూడా దాదాపు పూర్త యింది.

### సాగునీటితో సాగుకు మరింత భరోసా

నాగార్జునసాగర్ ఎడమ కాలువ లైనింగ్‌కు రూ.54 కోట్లు, AMR SLBC హై లెవల్ కెనాల్‌కు రూ. 442 కోట్లు, లో లెవల్ కెనాల్‌కు రూ.44.22 కోట్లు కేటాయించి ఆధునీకరణ పనులు చేపట్టారు. బ్రాహ్మణ వెల్లంల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు సంబంధించిన భూసే కరణ 90 శాతం పూర్తయింది. HLC, LLCల ద్వారా 2.61 లక్షల ఎకరాలకు యాసంగి సాగునీరు అందిం చారు. హైదరాబాద్ జంట నగరాలతో పాటు జిల్లా తాగునీటి అవసరాల కోసం~ఖరీ=, ఉద య సముద్రం రిజర్వాయర్లలో నీటి నిల్వలను చేపట్టారు.డిండి ప్రాజెక్టు హెడ్ రీచ్ పనులకు రూ. 1,800 కోట్లు మంజూరయ్యా యి. భూసేకరణ 98 శాతం పూర్త వడంతో పెండ్లిపాకాల రిజర్వాయర్ పూర్తి దిశగా పనులు సాగు తున్నాయి.

### రైతులకు ఆర్థిక అండ

రైతు రుణమాఫీలో భాగంగా జి ల్లాలో 2,34,281 మంది రైతు ల కు రూ.2,005.01 కోట్ల పంట రు ణా లు మాఫీ అయ్యాయి. గత యాసంగిలో 7.67 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చే సి , 48 గంట ల్లోనే రూ.1,829 కో ట్లను రైతుల ఖాతాల్లో జమ చేసి నట్లు ప్రభుత్వం తెలిపింది. న్నవ డ్లకు క్వింటాల్‌కు రూ.500 బోన స్ అమలు చేస్తున్నారు. ఎల్‌నినో పరిస్థితు లను దృష్టిలో ఉంచుకు ని కంది, పెసర, మినుము, ఆయిల్‌పామ్ తదితర ప్రత్యామ్నాయ పంటలను 50,300 ఎకరాల్లో సా గు చేసేలా ప్రణాళికలు రూపొం దించారు.

### విద్యా రంగంలో కొత్త అవకా శాలు

మహాత్మాగాంధీ యూనివర్సిటీ లో లా కళాశాలకు రూ.5 కోట్లు, బి.ఫార్మసీ కళాశాలకు రూ.6 కోట్లు, నూతన అకడమిక్ భవ నాలకు రూ.60.22 కోట్లు, ఎస్టీ హాస్టల్‌కు రూ.20 కోట్లు కేటా యించి పనులు చేపట్టారు. ఎస్ఎల్‌బీసీ వద్దరూ.20 కోట్లతో నర్సింగ్ కళాశాల, స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ఏర్పాటయ్యా యి. మరోవైపు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల తో పాటు అసెంబ్లీ నియోజకవ ర్గాల్లో రూ.48.90 కోట్లతో తెలం గాణ పబ్లిక్ స్కూళ్లు నిర్మిస్తున్నా రు.

### వైద్య సదుపాయాలకు విస్తరణ

నకిరేకల్ సీహెచ్‌సీని రూ.32 కో ట్లతో 100 పడకల ఏరియా ఆ స్పత్రిగా అభివృద్ధి చేశారు. ఆరో గ్యశ్రీ పరిమి తిని రూ.10 లక్షలకు పెంచడంతో జిల్లాలో 1.01 లక్షల మంది లబ్ధి పొందుతున్నట్లు అధి కారులు తెలిపారు.

### మహిళా సాధికారతకు కొత్త బాట

మహిళా స్వయం సహాయక సం ఘాలకు సాధారణ, వడ్డీలేని రు ణాల ద్వారా ఆర్థిక సహకారం అందుతోంది. ఎస్ఎల్‌బీసీ వద్ద రూ.3.50 కోట్లతో మహిళల ని ర్వహణలో పెట్రోల్ బంక్, రూ. 2.50 కోట్లతో 'నీలగిరి మహిళా మార్ట్' ఏర్పాటవుతున్నాయి. మహాలక్ష్మి పథకం లో భాగంగా రూ.500కే గ్యాస్ సిలిండర్‌తో 2.53 లక్షల కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయి. ఉచిత బస్సు ప్రయా ణం ద్వారా మహిళలకు రూ.423.24 కోట్ల మేర ఆదా జ రిగినట్లు ప్రభుత్వం పేర్కొంది. గృ హజ్యోతి పథకంలో 200 యూని ట్ల ఉచిత విద్యుత్‌తో 2.55 లక్ష ల మంది ప్రయోజనం పొందుతు న్నారు.ఇందిరమ్మ ఇళ్ల పథకంలో మొద టి విడతలో 4,862 ఇళ్ల నిర్మా ణం పూర్తయింది. రెండో విడత లో ప్రతి నియోజకవర్గానికి 2 వేల ఇళ్ల కేటాయింపు లక్ష్యంగా పను లు కొనసాగుతున్నాయి.

### భవిష్యత్ నల్లగొండకు కొత్త రూపురేఖలు

సాగునీరు, వ్యవసాయం, రహ దారులు, డిజిటల్ భూ పరిపాలన, విద్య, వైద్యం, మహిళా సాధి కారత, గృహ నిర్మాణం.. ఇలా పలు రంగాల్లో ఏకకాలంలో జరుగు తున్న అభివృద్ధి కార్యక్రమాలతో నల్లగొండ రూపురేఖలు మారుతు న్నాయి.వ్యవసాయ ఆధారిత జిల్లాగా ఉన్న నల్లగొండను పారి శ్రామిక, విద్యా, వైద్య, సాంకేతి కత, ఆధునిక మౌలిక వసతుల కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా అడుగులు పడుతున్నాయి. 'తెలం గాణ రైజింగ్–2047' లక్ష్యాల నేపథ్యంలో జిల్లా అభివృద్ధి మరింత వేగం పుంజుకునేలా ప్రణాళికలు కొనసాగుతున్నాయి.





# నల్లగొండ కోర్టు సంచలన తీర్పు

## మైనర్ బాలికపై వరుస అత్యాచారం కేసులో నిందితుడి కి యావజ్జీవ శిక్ష

**ప్రజా దీవెన,నల్లగొండ:** మైనర్ బాలికపై పలుమార్లు అత్యాచా రానికి పాల్పడిన కేసులో నింది తుడికి నల్లగొండ అత్యాచారం, పోస్కో ( POCSO )కేసుల ఫాస్ట్ ట్రాక్ కోర్టు కఠిన శిక్ష విధించింది. తిప్పర్తి మండలానికి చెందిన షేక్ ఉరఫ్ మహమ్మద్ ఖయ్యూంను దోషిగా నిర్ధారించిన న్యాయస్థా నం యావజ్జీవ కఠిన కారాగార శి క్షతో పాటు మొత్తం రూ.3,000 జరిమానా విధిస్తూ గురువారం తీర్పు వెలువరించింది.ఈ కేసులో నిందితుడికి గతంలోనూ ఇదే మైనర్ బాలికపై అత్యాచారం చే సిన కేసులో మొత్తం 51 ఏళ్ల కా రాగార శిక్ష పడింది. అయితే బె యిల్‌పై బయటకు వచ్చిన అనం తరం అదే బాలికను మరోసారి అపహరించి, పలుమార్లు అత్యా చారానికి పాల్పడినట్లు పోలీసు లు తెలిపారు.

### గత కేసులో 51 ఏళ్ల జైలు శిక్ష

2021లో మైనర్ బాలికపై అత్యా చారానికి పాల్పడిన ఘటనపై తి ప్పర్తి పోలీస్ స్టేషన్‌లో జతీ.చీశీ.2 42/2021గా కేసు నమోదైంది. దర్యాప్తులో నేరం రుజువు కావ డంతో న్యాయస్థానం వివిధ చ ట్టాల కింద నిందితుడికి 51 ఏళ్ల జైలు శిక్షతో పాటు జరిమానా విధించింది.అయినప్పటికీ బెయి ల్‌పై విడుదలైన తర్వాత నింది తుడు మళ్లీ అదే బాలికను అప హరించి అత్యాచారానికి పాల్ప డ్డాడని పోలీసులు తెలిపారు.

### రెండో కేసులోనూ నేరం రుజువు

ఈ ఘటనపై నల్లగొండ–II టౌన్ పోలీస్ స్టేషన్‌లో Cr.No.128/ 2023గా కేసు నమోదు చేసి పో లీసులు సమగ్ర దర్యాప్తు చేపట్టారు. IPC, POCSO Act, SC/ST (POA) Actలోని సంబంధిత సెక్షన్ల కింద అభియోగాలు నమోదు చేశారు.కేసును విచారించిన ఫాస్ట్‌ట్రాక్ కోర్టు నిందితుడిపై IPC సెక్షన్ 366, POCSO Act సెక్షన్ 5(j)(ii) r/w 6, SC/ST (POA) Act సెక్షన్ 3(2)(v) కింద నేరం రుజువైనట్లు నిర్ధారించింది. IPC సెక్షన్ 344 కింద మాత్రం నేరం రుజువు కాలేదని కోర్టు పేర్కొంది. POCSO Act సెక్షన్ 42 ప్రకారం అధిక శిక్ష వర్తించే నిబంధన కింద నిందితుడికి శిక్ష విధించినట్లు ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు.

### నిందితుడికి విధించిన శిక్షలు

3 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.1,000 జరిమానా తో పాటు POCSO Act సెక్షన్ 5(j)(ii) r/w 6 ప్రకారం 20 సంవత్స రాల కఠిన కారాగార శిక్ష, రూ.1 ,000 జరిమానా, అదే విధంగా SC/ST (POA) Act సెక్షన్ 3(2)(v): యావజ్జీవ కఠిన కారాగార శిక్ష,రూ.1,000 జరిమానా విధిం చారు. ఈ శిక్షలన్నీ ఏకకాలంలో అమలులో ఉంటాయని న్యాయ స్థానం ఆదేశించింది.

### అధికారులకు ఎస్పీ అభినంద నలు

నిందితుడికి కఠిన శిక్ష పడేలా సమర్థవంతంగా దర్యాప్తు నిర్వ హించిన పోలీసు అధికారులు, కోర్టు



ప్రక్రియలో సహకరించిన సిబ్బంది, సమర్థవంతంగా వా ద నలు వినిపించిన స్పెషల్ పబ్లిక్ ప్రా సిక్యూటర్ వేముల రంజిత్ కుమార్‌ను జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్, IPS అభినందించారు.

అప్పటి నల్లగొండ–II టౌన్ ఎస్ఐ ఎస్. సంపత్, నల్లగొండ SDPO వి. నర్సింహారెడ్డి, ప్రస్తుత డీఎస్పీ శివరాంరెడ్డి, II టౌన్ సీఐ ఆదిరెడ్డి, SHO డి. సైదాబాబు, DCRB సీఐ శ్రీను నాయక్, కోర్టు డ్యూటీ ఆఫీసర్ సుమన్, లైజన్ అధికారులు నరేందర్, మల్లికార్జున్ తది తరుల సేవలను ఎస్పీ ప్రత్యేకం గా ప్రశంసించారు.

### మహిళలు, బాలికలపై నేరాలపై కఠిన చర్యలు

ఈ సందర్భంగా ఎస్పీ శరత్ చంద్రపవార్ మాట్లాడుతూ మైనర్ బాలికలు, మహిళలపై నేరాలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠి న చర్యలు తీసుకుంటా మని స్పష్టం చేశారు. నేరాలపై సమర్థవం తంగా దర్యాప్తు చేసి, నిందితుల కు చట్టపరంగా శిక్ష పడేలా పోలీ సు శాఖ నిరంతరం కృషి చేస్తుం దని తెలిపారు.

# మే 2028 నాటికి సొరంగం పూర్తి

**జూన్‌లో నీటి వి డుదలకు సన్నద్ధం**

**మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కీలక ప్రకటన**



**ప్రజా దీవెన, నల్లగొండ:** నల్లగొండ జిల్లా భవిష్యత్ రూపురేఖలను మార్చే కీలక ప్రాజెక్టుల్లో ఎస్ఎ ల్‌బీసీ సొరంగ మార్గం ముందం జలో ఉందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు.మే 2028 నాటికి సొ రంగ నిర్మాణాన్ని పూర్తి చేసి, జూ న్ 2028లో నీటిని విడుదల చే యడమే లక్ష్యంగా పనులు కొ నసాగుతున్నాయని వెల్లడించా రు.గురువారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదా నంలో నిర్వహించిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మంత్రి అనంతరం తిప్ప ర్తి, మాడుగులపల్లి మండలాల్లో పలు అభివృద్ధి పనులకు శంకు స్థాపనలు చేశారు.తిప్పర్తి మండ లం దుప్పలపల్లిలో రూ.20 కోట్ల తో దుప్పలపల్లి-- కంకణాల ప ల్లి--ఖాజీరామారం రహదారి వి స్తరణ, పటిష్టీకరణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం తిప్పర్తి మండల కేంద్రం లో రూ.111 కోట్లతో తిప్పర్తి-- స ర్వారం రహదారి విస్తరణ, పటి ష్టీకరణ పనులకు శ్రీకారం చుట్టా రు.ఈ సందర్భంగా జరిగిన స మావేశాల్లో మంత్రి మాట్లాడుతూ రహదారుల అభివృద్ధి జరిగితే గ్రామీణ ప్రాంతాల్లో వాణిజ్యం, ప రిశ్ర మలు, ఉపాధి, ఉద్యోగ అ వకా శాలు మరింత పెరుగుతా యని పేర్కొన్నారు.

**ప్రతి ఎకరాకు సాగునీరు లక్ష్యం**

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పూర్తయితే నల్లగొండ నియోజక వర్గంలోని ప్ర తి ఎకరాకు సాగునీరు అందే అ వకాశం ఏర్పడుతుందని మంత్రి తెలిపారు. తద్వారా రైతులు రెం డు పంటలు సాగు చేసుకునే పరి స్థితి వస్తుందన్నారు. సొరంగ మా ర్గం కూలిపోయిన తర్వాత పను లను తిరిగి ప్రారంభించి ఇప్పటి వరకు 600 మీటర్ల మేర పనులు పూర్తి చేశామని తెలిపారు. నిర్ణీత గడువులో ప్రాజెక్టును పూర్తి చేసి సాగునీటిని అందించేం దుకు ప్ర భుత్వం చర్యలు తీసుకుంటోంద న్నారు.

**రహదారులపై భారీగా పెట్టుబడు లు**

రాష్ట్రవ్యాప్తంగా రూ.23 వేల కో ట్లతో ఆర్‌అండ్‌బీ రహదారులు, మరో రూ.16 వేల కోట్లతో పంచాయతీరాజ్ రహదారులు నిర్మిస్తు న్నట్లు మంత్రి తెలిపారు. నల్లగొం డ నియోజకవర్గంలో ఔటర్ రింగ్ రోడ్డుతో పాటు సుమారు రూ. 1,000 కోట్లతో ఆర్‌అండ్‌బీ రహదారుల అభివృద్ధి చేపడుతున్న ట్లు చెప్పారు.ప్రతి గ్రామంలో రూ. 30 లక్షలతో రహదారులు, ము రుగుకాలువల పనులకు నిధులు మంజూరు చేస్తున్నామని వెల్లడించారు.

**విద్యుత్ అవసరాలకు రూ.200 కోట్ల సబ్‌స్టేషన్**

తిప్పర్తి, మాడుగులపల్లి మండ లాల్లో భవిష్యత్తులో విద్యుత్ స మస్యలు తలెత్తకుండా రూ.200 కోట్లతో 220 కేవీ సబ్‌స్టేషన్ మం జూరు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. పజ్జూరు సమీపంలో ఇం దుకోసం 10 ఎకరాల స్థలాన్ని అ ధికారులు గుర్తించారని చెప్పా రు.దుప్పలపల్లికి ఇప్పటికే సబ్‌స్టే షన్ మంజూరు చేశామని, వచ్చే వారంలో సబ్‌స్టేషన్‌తో పాటు స్వ యం సహాయక సంఘాల సమ భావన భవనానికి శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు. ఎస్ఎల్‌బీసీ ద్వారా సాగునీరు అందుబాటులోకి వస్తే వ్యవసా య అవసరాలు పెరుగుతాయ ని, అందుకు అనుగుణంగా అవ సరమైన గ్రామాల్లో విద్యుత్ మౌ లిక వసతులను ముందుగానే బలోపేతం చేస్తున్నామని మంత్రి తెలిపారు.

**గ్రామాల రూపురేఖలు మార్చడమే లక్ష్యం**

సిలార్ మియాగూడెం చెరువును నింపేందుకు చర్యలు తీసుకుం టామని మంత్రి హామీ ఇచ్చారు. రహదారులు, విద్యుత్, సాగునీ టితో పాటు గ్రామాల్లో అవసరమై న మౌలిక వసతులను అభివృద్ధి చేసి గ్రామాల రూపురేఖలను మార్చడమే తన లక్ష్యమని తె లి పారు.ప్రభుత్వం పేదల సంక్షేమం తో పాటు మౌలిక వసతుల అభి వృద్ధికి ప్రాధాన్యం ఇస్తోందన్నా రు. స్మార్ట్ రేషన్ కార్డులు, సన్న బియ్యం, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వంటి పథకాల ను ప్రభుత్వం అమలు చేస్తోం దని చెప్పారు. ఒక్కో లబ్ధిదారు కు రూ.5 లక్షలతో ఇందిరమ్మ ఇ ళ్ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.సాగునీరు-రహదారులు-విద్యుత్-మౌలిక వసతులు ఒకేసారి బలోపేతం అయితే నల్లగొండ గ్రామీణ ప్రాంతాల ఆర్థిక, సామాజిక ముఖచిత్రం మారే అవకాశం ఉందని మంత్రి వ్యాఖ్యలు సూచిస్తున్నాయి. మంత్రి వెంట ఆయా గ్రామాల స ర్పంచులు, ప్రజాప్రతినిధులు, ఆ ర్డీవో వై. అశోక్‌రెడ్డి, ఆర్‌అండ్ బీ అధికారులు తదితరులు పాల్గొ న్నారు.







# మరణం దాటి... మరో ఇద్దరికి కంటి చూపు

**గుడుగుంట్లపాలెం గ్రామస్థురాలు సోమమ్మ నేత్రదానం**

**ఆదర్శంగా నిలిచిన యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడి కుటుంబం**



ఒక ఆదర్శప్రాయమైన నిర్ణయం రెండు జీవితాల్లోని చీకట్లను తరిమి వెలుగులు నింపనుంది. కార్నియా అంధత్వంతో బాధపడే ఇద్దరికి కంటి చూపును ప్రసాదించనుంది. సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలంలోని గుడుగుంట్లపాలెం గ్రామానికి చెందిన యూటీఎఫ్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు బక్కా శ్రీనివాసాచారి తల్లి సోమమ్మ మంగళవారం రాత్రి కార్డియాక్ అరెస్ట్‌తో మరణించారు. పుట్టెడు దు:ఖంలోనూ ఆమె కుటుంబ సభ్యులు సోమమ్మ నేత్రాలను దానం చేసేందుకు ముందుకు వచ్చారు. లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ ఐ డొనేషన్ సెంటర్‌ను సంప్రందించగా, అదే రాత్రి వారు గుడుగుంట్లపాలెం గ్రామానికి చేరుకుని రెండు కంటి పొరలను సేకరించారు. కార్నియా అంధత్వంతో బాధపడే ఇద్దరికి వాటిని అందించి కంటి చూపును ప్రసాదించనున్నట్లు ఐ డొనేషన్ సెంటర్ సిబ్బంది తెలిపారు. చైతన్యవంతమైన నిర్ణయం తీసుకుని స్ఫూర్తిగా నిలిచిన బక్కా సోమమ్మ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. సోమమ్మకు ఇద్దరు కుమారులు, ఐదుగురు కూతుళ్లు. గుడుగుంట్లపాలెం గ్రామంలో నేత్రదానం చేసిన మొదటి వ్యక్తి సోమమ్మనే అవడం అభినందనీయం.

# కీసర పోలీస్ స్టేషన్‌లో కలకలం

**ఏసీబీ వలలో కీసర సీఐ, ఎస్సైలు**




**ప్రజా దీవెన, హైదరాబాద్:** కీసర చెరువు వద్ద హైటెక్ ఏసీబీ ఆపరేషన్ కీసర పోలీస్ హబ్‌లో ఆల్గారిథమ్స్, న్యూరో-లాగ్‌లను పక్కనపెట్టి 'పాతకాలపు' అవినీతికి తెరలేపిన ఖాకీలకు యాంటీ కరప్షన్ బ్యూరో (ACB) క్వాంటం నిఘా విభాగం ఊహించని షాక్ ఇచ్చింది. స్టేషన్ బెయిల్ డేటా లాక్‌ను అన్‌లాక్ చేసేందుకు ఏకంగా రూ.10 లక్షల క్రిప్టో-క్యాష్ డిమాండ్ చేసిన కేసులో కీసర సీఐ, ఎస్సైల బాగోతం బట్టబయ లైంది. 50-50 ఫార్ములా ఓ కేసు లో నిందితుడి బయోమెట్రిక్ బె యిల్ ఆమోదం కోసం మొత్తం రూ.10 లక్షల లంచం డిమాండ్ చేసినట్లు తేలింది. ఇందులో సీఐ ఆంజనేయులు న్యూరల్ వాలెట్ కు రూ.5 లక్షలు మళ్లించేలా ఎ స్సై జ్ఞానానందరెడ్డి డీల్ కుది ర్చారు. బాధితుడు రహస్యంగా ఏసీబీకి ఎన్‌క్రిప్టెడ్ కంప్లైంట్ పంప డంతో సెంట్రల్ విజిలెన్స్ డ్రోన్లు రంగంలోకి దిగాయి.కీసర చెరు వు వద్ద సర్వైలెన్స్ ట్రాప్ ట్రాకింగ్ నివారించేందుకు ఎస్సై పాతకాల పు నగదు రూపంలో ముడుపు లు తీసుకోవాలని నిర్ణయించు కుని, కీసర చెరువు పరిసరాలను వేదికగా ఎంచుకున్నారు. బాధితుడి నుంచి ఆ ముడుపు లు స్వీకరిస్తున్న క్షణంలోనే, ఇన్వి జిబుల్ క్లోకింగ్ టెక్నాలజీతో మా టువేసిన ఏసీబీ టాస్క్‌ఫోర్స్ అ ధికారులు, నానో-ట్రాకర్ల సహా యంతో ఎస్సై జ్ఞానానందరెడ్డిని రెడ్ హ్యాండెడ్‌గా అదుపులోకి తీ సుకున్నారు.వెనువెంటనే కీసర పోలీస్ స్టేషన్‌లోని డిజిటల్ సర్వ ర్లు, సీఐ క్యాబిన్‌ను ఏసీబీ ప్రత్యే క బృందం ఆధీనంలోకి తీసుకుని డాటా-ఫోరెన్సిక్ సోదాలు చేప ట్టింది. సీఐ ఆంజనేయులు ప్రమే యంపై క్వాంటం కాల్-లాగ్స్, ఎన్‌క్రిప్టెడ్ మెసేజ్‌ల ఆధారంగా ద ర్యాప్తు వేగవంతం చేశారు. టెక్నా లజీ ఎంత మారినా అవినీతి పద్ధ తి మారలేదని, డిజిటల్ యుగం లోనైనా అడ్డంగా దొరికి పోవా ల్సిందేనని ఈ దాడి మరో సారి నిరూపించింది.


# చరిత్రను ఓటు బ్యాంకుకు వాడొద్దు



**శాలిగౌరారం:** సెప్టెంబర్ 17 ఘట్టాన్ని విలీనం, విమోచన, సమైక్యత, ప్రజాపాలన అనే పేర్లతో వేరువేరుగా పిలుస్తున్నా, చరిత్రను రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవద్దని తెలంగాణ జె ఏసీ జిల్లా చైర్మన్, శాలిగౌరారం మండలం ఊట్కూరు గ్రామానికి చెందిన యంపల్ల పురుషోత్తం రెడ్డి కోరారు. 1948 నాటి పరిణామాల్లో నిజాం పాలన, రజాకార్ల పాత్ర, తెలంగాణ రైతాంగ పోరాటం, ప్రజల త్యాగాలను ఆధారాలతో యువతకు చెప్పాలని, వాట్సాప్ ప్రచారాన్ని నమ్మకుండా ఆధారాలతో నిజాలు తెలుసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో రాజకీయాలకు అతీతంగా చారిత్రక సదస్సులు నిర్వహించి, పాత పత్రాలు, ఫోటోలు, సాక్షుల జ్ఞాపకాలను సేకరించాలని, సెప్టెంబర్ 17 ఏ ఒక్క పార్టీ సొత్తు కాదని, అది తెలంగాణ ప్రజల చరిత్ర అని పేర్కొన్నారు.

# నరేంద్ర మోడీ తోనే దేశం అభివృద్ధి..

**రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పిండి పాపిరెడ్డి..**



**కనగల్:** నరేంద్ర మోడీ తోనే దేశం అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర కౌన్సిలర్ సభ్యులు పిండి పాపిరెడ్డి అన్నారు..సెప్టెంబర్ 17న భారత ప్రధానిమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా కనగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పేషెంట్లకు అరటి పండ్లు డబల్ రొట్టె పూడలు పంపిణీ చేశారు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పిండి పాపిరెడ్డి మాట్లాడుతూ ఏ స్వార్ధం లేకుండా 25 సంవత్సరాల కాలంలో సుదీర్ఘ ప్రజా సేవ చేయడంలో భారతదేశ అభివృద్ధికి ప్రపంచ దేశాలలో భారతదేశాన్ని అగ్రగామిగా ఉంచడానికి నిరంతరం శ్రమిస్తున్నటువంటి దేశ ప్రధానికి ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు శక్తి సామర్థ్యాలు ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మాలే వెంకటరెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి తిరందాసు కనకయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు దాసరి వెంకన్న, సీనియర్ నాయకులు బెజవాడ నంద గౌడ్ ,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు కట్ట శ్రీనివాస్, ప్రభుత్వ డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల సబ్ ట్రెజరీలో ఏసీబీ 'ఆపరేషన్ రెడ్ హ్యాండెడ్'

**రూ. లక్ష లంచం తీసుకుంటూ చిక్కిన ఇద్దరు అధికారులు**



**ప్రజా దీవెన, చేవెళ్ళ:** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల సబ్-డివిజనల్ ట్రెజ రీ కార్యాలయం వేదికగా సాగిన లంచావతారాల దందాకు అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికా రులు తెరదించారు. విధి నిర్వహణలో అవినీతికి పాల్పడుతూ, పదవీ విరమణ పొందిన ఉద్యోగి కష్టార్జితా న్ని మింగేందుకు యత్నిం చిన సబ్-ట్రెజరీ అధికారి (STO), అసిస్టెంట్ ట్రెజరీ అధికారి (ATO)లతో పాటు వారికి సహకరించిన ఓ ప్రైవేట్ వ్యక్తి ఏసీబీ వలలో చిక్కారు. రిటైర్డ్ పంచాయతీ కా ర్యదర్శికి రావాల్సిన సస్పెన్షన్ కాలం నాటి జీతం బకాయిలు (రూ. 23,25,390/-), పెన్షన్ సర్దుబా టు బకాయిలు (రూ. 4,29,00 0/-) క్లియర్ చేయడానికి అధికా రులు పెద్ద మొత్తంలో డిమాండ్ చేశారు.ఫైల్ ముందుకు కదలా లంటే రూ. 2,50,000/- లంచం సమర్పించుకోవాలని వేధించా రు.ఇందులో భాగంగా మొదటి విడతగా రూ. 1,00,000/- ఇ చ్చేందుకు ఒప్పందం కుదిరింది. బాధితుడు ఏసీబీని ఆశ్రయించ డంతో, రంగారెడ్డి రేంజ్ అధికారు లు పక్కా వ్యూహంతో వలప న్నారు.

**వసూళ్ల పంపకం.. రెడ్ హ్యాండె డ్‌గా అరెస్ట్**

కార్యాలయంలో లంచం చేతులు మారుతుండగా అధికారులు మె రుపు దాడి చేశారు. AO-1 ఉప- ఖజానా అధికారి - మడిగల క్ష్మ య్య బాధితుడి నుంచి తన వా టాగా రూ. 50,000/- నేరుగా తీ సుకుంటూ పట్టుబడ్డారు. AO-2 సహాయ ఖజానా అధికారి - కావలి అనురాధ ఈమె ఆదేశాల మే రకు ఆమె తరఫున ప్రైవేట్ వ్యక్తి (ఆా3) వడ్డే జంగయ్య అలియాస్ చిన్న మిగిలిన రూ. 50,000/- తీ సుకుంటుండగా అధికారులు అ దుపులోకి తీసుకున్నారు. స్వా ధీనం చేసుకున్న రూ. 1,00,00 0/- నగదును సీజ్ చేసిన అధి కా రులు, ముగ్గురిపై కేసు నమోదు చేసి నాంపల్లిలోని స్పెషల్ ఏసీబీ కోర్టులో రిమాండ్ నిమిత్తం హాజ రుపరుస్తున్నారు. నిందితుల ని వాసాల్లోనూ సోదాలు కొనసాగు తున్నాయి.

**లంచం అడిగితే ఎలా ఫిర్యాదు చేయాలి?**

బాధితులు లేదా ప్రజల నుంచి ఎవరైనా ప్రభుత్వ అధికారులు లంచం డిమాండ్ చేస్తే ఏసీబీని నేరుగా సంప్రదించవచ్చుటోల్ ఫ్రీ నంబర్1064, వాట్సాప్ 94404 46106, సోషల్ మీడియా X @Telangana_ACB), Face book (Telangana ACB) ప్రభుత్వ కార్యాలయాల్లో అందు బాటులో ఉన్న ఏసీబీ అధికారిక QR కోడ్ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చు. ఫిర్యాదుదారుల పే ర్లు, వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని ఏసీబీ అధి కారులు వెల్లడించారు.

# గ్రాడ్యుయేట్స్ ఎమ్మె ల్సీ ఓటర్ల నమోదుకు షెడ్యూల్ విడుదల

**ఫారం-18తో ఓటు న మోదు తప్పనిసరి**

**ఇప్పటికే ఓటర్ల జాబితాలో ఉ న్నవారూ మళ్లీ దరఖాస్తు చేయా ల్సిందే**

**ప్రజా దీవెన, హైదరాబాద్:** గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి తెలంగాణలో ఎ న్నికల ప్రక్రియ వేగం పుంజుకుం టోంది.మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్, వరంగల్-ఖ మ్మం-నల్గొండ గ్రాడ్యుయేట్స్ ఎ మ్మెల్సీ నియోజకవర్గాలకు కొత్త గా ఓటర్ల జాబితాలను సిద్ధం చే యనున్నట్లు తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం ప్రకటించింది. ఈ ప్రక్రియలో కీల కంగా ఇప్పటికే ఓటర్ల జాబితాలో పేరున్న గ్రాడ్యుయేట్లు కూడా మ రోసారి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఇందుకోసం సవరిం చిన ఫారం-18లో దరఖాస్తు స మర్పించాలి.

**ఆన్‌లైన్‌లోనూ దరఖాస్తుకు అవకాశం**

గ్రాడ్యుయేట్లు తమ ఓటు హక్కు నమోదుకు జజూ తెలంగాణ వె బ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దర ఖాస్తు చేసుకోవచ్చు. అదేవిధం గా సంబంధిత ఎన్నికల అధికారు ల వద్ద ఫారం-18తో పాటు అవ సరమైన ధ్రువపత్రాలను సమ ర్పించే అవకాశం కూడా ఉంది. కొత్త ఓటర్ల జాబితాల రూపకల్ప న నేపథ్యంలో అర్హత కలిగిన గ్రా డ్యుయేట్లు నిర్ణీత ప్రక్రియను పా టించి తమ పేర్లను నమోదు చే సుకోవాలని ఎన్నికల అధికారు లు సూచిస్తున్నారు. ఎమ్మెల్సీ ఎ న్నికల్లో ఓటు హక్కు వినియోగిం చుకునేందుకు ఈ నమోదు ప్రక్రి య కీలకంగా మారనుంది.

# ఎంపవర్మెంట్ ఫీస్ట్ పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి కోమటిరెడ్డి



**ప్రజా దీవెన, భువనగిరి టౌన్:** యువతలో విద్య, నైపుణ్యాభి వృద్ధి, కెరీర్ మార్గదర్శకత్వం, నాయకత్వ అవకాశాలు, సామాజిక భాగస్వామ్యం వంటి అంశాల ద్వారా సాధికారత కల్పించే లక్ష్యంతో భువనగిరిలో అక్టోబర్ 18న నిర్వహించనున్న యూత్ ఎంపవర్మెంట్ ఫీస్ట్--2026 కార్యక్రమం అభినందనీయమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. గురువారం యూత్ ఎంపవర్మెంట్ ఫీస్ట్--2026 పోస్టర్‌ను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువతకు అర్థవంతమైన అవకాశాలను కల్పించడంతో పాటు తెలంగాణ సామాజిక, ఆర్థిక అభివృద్ధిలో యువత పాత్రను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. యువత ఎదుర్కొంటున్న సమస్యలు, వారికి అందుబాటులో ఉన్న అవకాశాలు, విద్య, నైపుణ్యాభివృద్ధి, కెరీర్ ఎంపికలు, నాయకత్వ లక్షణాల పెంపొందింపు తదితర అంశాలపై ఫీస్ట్‌లో చర్చ జరగడం ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో యువత, విద్యార్థులు, విద్యావేత్తలు, వివిధ రంగాల నిపుణులు, కమ్యూనిటీ ప్రతినిధులు ఒకే వేదికపైకి వచ్చి తమ ఆలోచనలు, అనుభవాలను పంచుకునేందుకు యూత్ ఎంపవర్మెంట్ ఫీస్ట్ గొప్ప వేదికగా నిలుస్తుందని మంత్రి తెలిపారు. యువతలోని ప్రతిభను వెలికితీసి, వారికి సరైన మార్గదర్శకత్వం అందించడం ద్వారా సమాజ అభివృద్ధిలో వారి భాగస్వామ్యాన్ని పెంచేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పసల ఫౌండేషన్ ఫౌండర్ విక్రమ్ సాగర్, పసల ఫౌండేషన్ చైర్మన్ అర్జున్ మదన్, సీఈఓ గోకుల్ రమణ, ప్రోగ్రామింగ్ డైరెక్టర్ రాజా, ఫాదర్ జూలియన్, చిలువేరు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎలాంటి ఇబ్బందులు లేకుండా వినాయక నిమజ్జనానికి ఏర్పాట్లు



**ప్రజా దీవెన, హాలియా:** ఎలాంటి ఇబ్బందులు కలగకుం డా వినాయక నిమజ్జనానికి ఏ ర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు.గురువారం ఆయ న నల్గొండ జిల్లా హాలియా మున్సిపల్ పరిధిలోని అలీ నగర్ ( 14వ మైలురాయి) సమీపంలో వినాయక నిమజ్జనం నిర్వహించే నాగార్జునసాగర్ ప్రధాన ఎడమ కాలువ వద్ద ఏర్పాట్లను పరిశీలిం చారు.నిమజ్జనానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందే చేయాల ని, నిమజ్జనం సందర్భంగా ఎ లాంటి ప్రమాదాలు సంభవించ కుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. ఎన్ఎస్పి ప్రధాన కాలువలో ఈనెల 22 నుండి 25 వరకు నీరు తగ్గకుండా ఒకే స్థాయిలో ఉండేలా చూడాలని ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు .నిమజ్జనం సందర్భంగా ఎన్ఎస్పీ కాలువ వద్ద గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయాలని, అలాగే ఆపదమిత్ర వాలంటీర్ల సహకారం తీసుకోవాలని, పోలీసు తో పాటు, 12 వ బెటాలియన్ పోలీసు సేవలను సిద్ధంగా ఉంచడం జరుగుతుందని, స్థానిక గజ ఈతగాళ్లను కూడా అందుబాటులో ఉంచుకోవాలని అధికారులను ఆదేశించారు. పోలీసు అధికారులు నాలుగు రోజులపాటు 24 గంటలు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని,వినాయక విగ్రహాలు నిమజ్జనం చేసిన తర్వాత వెంటనే చెత్తను బయటికి తీసివేసేందుకు గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిమజ్జనం సవ్యంగా సాగేలా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని, నిమజ్జనానికి కావాల్సిన క్రేన్లు, వాహనాలు, ఇతర సామాగ్రి వంటి ఏర్పాట్లు అన్ని ముందే సిద్ధం చేసుకోవాలని చెప్పారు. మిర్యాలగూడ ఆర్డీవో రమణా రెడ్డి, డి.ఎస్.పి రవి, సిఐ రాఘవ రావు, ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు ఉన్నారు.

# ఆర్య సమాజ్‌లో జాతీయ జెండా ఆవిష్కరణ



**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్::** నల్లగొండలోని ఆర్య సమాజ్ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్య సమాజ్ అధ్యక్షుడు బోయపల్లి కృష్ణారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. అప్పటి ఉప ప్రధాని, హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి ఫలితంగానే హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైందన్నారు. తెలంగాణ ప్రాంతానికి విమోచనం కల్పించి, హైదరాబాద్ సంస్థానాన్ని భారత యూనియన్‌లో విలీనం చేయడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ఆయన దృఢ సంకల్పం, సమర్థవంతమైన చర్యల ఫలితంగానే దేశ సమైక్యత మరింత బలపడిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్య సమాజ్ ఉపాధ్యక్షుడు కోటేశ్వరరావు, కార్యదర్శి సూర్యనారాయణ, కోశాధికారి షాపల్లి రవిప్రసాద్‌రావు, శంకరయ్య, రామ్మోహన్, జయప్రద, ఎల్లయ్య, భాస్కరరావు, లక్ష్మీనర్సు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ పరిధిలో ఉన్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి :ఎమ్మెల్యే

**ప్రజా దీవెన కోదాడ :** కోదాడ నియోజకవర్గ పరిధిలో ఉన్న జర్నలిస్టులతో కోదాడ శాసన సభ్యురాలు నలమాద పద్మావతి రెడ్డి పట్టణంలోని ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఇష్టాగోష్టి చిట్ చాట్ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుతం జర్నలిస్టులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను విలేకరులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు ఆమె స్పందించి వాటిని పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకొని కృషి చేస్తానని హామీ ఇచ్చారు జర్నలిస్టులు వృత్తిపరమైన సమస్యలు వారి సమక్షేమానికి సంబంధించిన అంశాలు స్థానికంగా ఎదురవుతున్న ఇబ్బందులు ఇతర విషయాలు సమావేశంలో చర్చ నిర్వహించారు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు తన వంతు సహకారం అందిస్తానని ఆమె తెలిపారు అలాగే కోదాడ పట్టణంలో సెప్టెంబర్ 19వ తారీకు నిర్వహించే జాబు మేళా కార్యక్రమం విలేకరులతో చర్చించారు.

# పేదపిల్లల ఆహారంతో రాష్ట్ర ప్రభుత్వం ఆటలు

## రూ.900 కోట్ల టెండర్లపై సిట్ వేయాలి

## గురుకులాల టెండర్లపై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సంచలన ఆరోప ణలు



**ప్రజా దీవెన, హైదరాబాద్:** తెలంగాణ గురుకులాల్లో విద్యార్థులకు అందిస్తున్న ఆహార సరు కుల కొనుగోళ్లపై బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర ఆరోపణలు చేశారు. పేద విద్యార్థులకు నాసి రకం, కల్తీ సరుకులు అందించే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు. రూ.900 కోట్ల విలువైన టెండర్ల వ్యవహారంపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేసి, సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాం డ్ చేశారు.తెలంగాణ భవన్‌లో గురువారం నిర్వహించిన మీడి యా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులను తల్లిదండ్రులు పాఠశాలలకు పంపేది మంచి విద్యతో పాటు పౌష్టికాహారం అందుతుందనే నమ్మకంతోనేనని అన్నారు. అయితే ప్రస్తుత ప్రభుత్వ హయాంలో గురుకుల విద్యార్థుల ఆహారం విషయంలోనూ అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపించారు.గతంలో గురుకులాల్లో జిల్లా స్థాయిలో కలెక్టర్, అదనపు కలెక్టర్, సంక్షేమ అధికారులు, ప్రిన్సిపల్స్ తో కూడిన కమిటీల ద్వారా సరుకుల కొనుగోలు జరిగేదని ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. స్థానికంగా సరుకుల నాణ్యతను పరిశీలించి కొనుగోలు చేసే అవకాశం ఉ ండేదన్నారు. ప్రస్తుతం జిల్లా స్థాయి కొనుగోలు విధానాన్ని తొలగించి, రాష్ట్ర స్థాయిలో కేంద్రీకృత కొనుగోళ్లకు ప్రాధాన్యం ఇచ్చారని ఆయన విమర్శించారు. జీవో నంబర్ 17 ద్వారా కొనుగోళ్లకు సంబంధించిన అధికారాలను పీఎంయూకు అప్పగించారని ఆరోపించారు.

### నేకాఫ్ సంస్థపై ఆరోపణలు

గురుకులాలకు ఆహార సరుకుల సరఫరా కోసం 'నేకాఫ్' సంస్థకు భారీ స్థాయిలో కాంట్రాక్టు ఇచ్చా రని ప్రవీణ్ కుమార్ ఆరోపిం చారు. గతంలో ఈ సంస్థపై ప్రభు త్వ విభాగాల నుంచి చర్యలు తీసుకున్నట్లు, బ్లాక్‌లిస్ట్‌లో పెట్టినట్లు ఆయన పేర్కొన్నారు. అయితే అదే సంస్థకు తిరిగి గురుకులాల సరఫరా కాంట్రాక్టు ఎలా దక్కిందో ప్రభుత్వం ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. సంస్థకు సంబంధించిన బాధ్యతలు, కార్యాలయం, నిర్వహణ వ్యవస్థ తదితర అంశాలపై కూడా ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు.

వివిధ ఆహార సరుకులకు మార్కెట్ ధరలతో పోలిస్తే అధిక ధరలు చెల్లిస్తున్నారనే ఆరోపణలను ప్రవీణ్ కుమార్ చేశారు. పిండి, చక్కెర, పల్లీలు, పెసరపప్పు, ఎండు కొబ్బరి, ఎండు మిర్చి, పామాయిల్ వంటి సరుకుల ధరలను ఉదాహరణగా ప్రస్తావించారు. బ్రాండెడ్ సరుకులకు బదులుగా బ్రాండ్, ధర వివరాలు స్పష్టంగా లేని సరుకులు సరఫరా చేస్తున్నారంటూ ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం కాంట్రాక్టర్లతో ధరలపై సరైన చర్చలు జరిపిందా? సరుకుల నమూనాలను పరిశీలించిందా? ప్రిన్సిపల్స్ అభిప్రాయాలు తీసుకుందా? అనే అంశాలపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

### విద్యార్థుల ఆహార నాణ్యతపై ఆందోళన

నాసిరకం లేదా కల్తీ సరుకులు విద్యార్థుల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. పౌష్టికాహార లోపం, అనారోగ్య సమస్యలు తదితర ప్రమాదాలు ఏర్పడవచ్చని అన్నారు.అయితే తాను ప్రస్తావించిన ఆరోగ్యపరమైన తీవ్రమైన ప్రభావాలకు సంబంధించి శాస్త్రీయ ఆధారాలు, నిర్దిష్ట పరీక్షా నివేదికలను ప్రభుత్వం లేదా సంబంధిత అధికారులు బహిర్గతం చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గురుకుల విద్యార్థులకు వారానికి ఐదు సార్లు గుడ్లు, నిర్ణీత సంఖ్యలో చికెన్, మటన్ అందించేవారని ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. ప్రస్తుతం గుడ్ల సరఫరా తగ్గిందని, నాణ్యతపై కూడా అనుమానాలు ఉన్నాయని ఆరోపించారు. విద్యార్థులకు అందించే ఆహారంలో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని, తల్లిదండ్రులు కూడా ఆహార సరఫరాపై నిఘా పెట్టాలని ఆయన సూచించారు.

### యూనిఫాంలు, బెల్ట్, టై, బాక్సుల టెండర్లపైనా ఆరోపణలు

గురుకుల విద్యార్థుల యూని ఫాం, బెల్ట్, టై, ఐడీ కార్డులు, బాక్సులు, నోట్‌బుక్స్ తదితర వస్తువుల టెండర్లలోనూ గతంలో నిబంధనలను ప్రత్యేకంగా రూపొందించి కొందరికే ప్రయోజనం కలిగేలా చేశారని ప్రవీణ్ కుమార్ ఆరో పించారు.నేతన్నలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన స్థానిక కాంట్రాక్టర్లకు అవకాశాలు తగ్గించి ఇతర ప్రాంతాల సంస్థలకు టెం డర్లు కట్టబెడుతున్నారని విమ ర్శించారు. బాక్సుల ధరలు, యూనిఫాం సంబంధిత సరఫరాల్లోనూ భారీ ధరల వ్యత్యాసాలు ఉన్నాయని ఆరోపించారు.గురుకులాల సరుకుల టెండర్లలో దాదాపు రూ.900 కోట్ల విలువైన వ్యవహారం ఉందని పేర్కొన్న ప్రవీణ్ కుమార్.. మొత్తం టెండర్ ప్రక్రియపై సమగ్ర దర్యాప్తు అవసరమన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు, సంబంధిత అధికారు లు, కాంట్రాక్టర్ల పాత్రతో పాటు కమిషన్ల ఆరోపణలపైనా విచారణ జరగాలని డిమాండ్ చేశా రు. సిట్టింగ్ జడ్జి ఆధ్వర్యంలో విచారణ జరిపించాలని కోరారు.

ప్రభుత్వం తాము చేసిన ఆరోప ణలను ఖండిస్తే.. టెండర్ల సమ యంలో ధరలపై చర్చలు జరిపి నట్లు, సరుకుల నమూనాలను పరిశీలించినట్లు, గురుకుల ప్రిన్సిపల్స్ అభిప్రాయాలు తీసుకున్నట్లు ఆధారాలతో నిరూపించాలని ప్రవీణ్ కుమార్ సవాల్ చేశారు.అలా ప్రభుత్వం ఆధారాలు చూపగలిగితే తాము రాజకీయాల నుంచి తప్పుకోవ డానికి సిద్ధమని అన్నారు. గురుకుల విద్యార్థుల ఆహారం, సరుకుల నాణ్యత, టెండర్ల పారదర్శకతపై తల్లిదండ్రులు, ప్రిన్సిపల్స్, రీజినల్ కోఆర్డినేటర్లు ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. సమస్యలపై చర్యలు తీసుకునే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# నిరుద్యోగ యువతకు గొప్ప అవకాశం

## ఈనెల 19 న సూర్యపేట జిల్లా కోదాడలో నిరుద్యోగ యువతకు మెగా జాబ్ మేళా

## ఉమ్మడి నల్గొండ జిల్లా నిరు ద్యోగ యువతకు అవకాశం

## నల్లగొండ జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్

**ప్రజా దీవెన, నల్లగొండ:** వేలాది మంది నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 19 న సూర్యాపేట జిల్లా, కోదాడ పట్టణం లోని సెయింట్ జోసఫ్ సిసిఆర్ విద్యాలయంలో ఉమ్మడి నల్గొండ జిల్లా నిరుద్యోగ యువతకు ఉద్దేశించి మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. మెగా జాబ్ మేళా విషయమై గురువారం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ మెగా జాబ్ మేళాలో 250 కి పైగా కంపెనీలు పాల్గొని వేలాది మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.పదవ తరగతి చదివిన వారి నుండి మొదలుకొని డిగ్రీ ,ఆపై చదివిన వారు, అలాగే టెక్నికల్ కోర్సులు చేసిన వారు కూడా ఈ జాబ్ మేరకు హాజరయ్యేందుకు అర్హులని తెలిపారు .జాబ్ మేళాలో వివిధ రకాల కంపెనీలు వివిధ రకాల ఉ ద్యోగాలను కల్పించనున్నాయని, ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ఇంటర్వ్యూలు కొనసాగుతాయని, జాబ్ మేళాకు హాజరయ్యే వారి కోసం సూర్యాపేట జిల్లా యంత్రాంగం భోజన సౌకర్యాన్ని కూడా ఏర్పాటు చేసిందని కలెక్టర్ వెల్లడించారు. అభ్యర్థులు ముందస్తుగా నిశీఝసఎవస్త్రుయిశీఎవశ్రీఝ.షిశీఎ పోర్టల్ సందర్శించి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుందని, లేదా స్కాన్ ద్వారా కూడా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని ఆయన వెల్లడించారు .

ప్రస్తుత పరిస్థితుల్లో ఉద్యోగం పొందడం ఒక గొప్ప అవకాశం అని, నిరుద్యోగ యువత ఉద్యోగం సంపాదించడం పై దృష్టి సారించాలని కోరారు.కోదాడలో నిర్వహించే మెగా జాబ్ మేళాకు ఎక్కువ మంది నిరుద్యోగ యువత హాజరయ్యే విధంగా జిల్లా అధికారులు బాధ్యతగా తీసుకొని పనిచేయాలని, ఎక్కువ మంది యువతకు ఉ ద్యోగాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఇం దుకుగాను కోదాడలో 19వ తేదీ నిర్వహించనున్న జాబ్ మేళా పై విస్తృత ప్రచారం కల్పించాలని,వార్తా పత్రికలు, చానళ్లు ,సోషల్ మీడియా ద్వారా ప్రచారం నిర్వహించాలన్నారు. జిల్లాలోని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం తో పాటు, అన్ని కళాశాలల ప్రిన్సిపాల్సు



నిరుద్యోగ యువతకు జాబ్ మెలాపై అవగాహన కల్పించాలని, వాట్సప్ గ్రూపుల ద్వారా, ఈ మెయిల్స్ ద్వారా వారికి తెలియజేయాలని చెప్పారు. అలాగే మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సైతం మహిళలలు ఈ జాబ్ మేళా ద్వారా ఉద్యోగ అవకాశాలు పొందించేందుకు అవకాశం కల్పించాలన్నారు. దీని వల్ల ఇంజనీరింగ్ తదితర కళాశాలల్లో వారి రెప్యూటేషన్ పెరుగుతుంద ని తెలిపారు. జిల్లాలోని అధికా రులు, ఉద్యోగులందరూ జాబ్ మేళా పై ప్రతి ఒక్కరికి తెలియ చేసి కోరారు.

# ధ్యాన్ చంద్ లాంటి గొప్ప క్రీడాకారుల అవసరముంది




**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** నల్గొండ జిల్లా నుండి ధ్యాన్ చంద్ లాంటి గొప్ప క్రీడాకారులు రావలసిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు.గురువారం నల్గొండ జిల్లా కేంద్రంలోని మేకల అభినవ స్టేడియంలో కే లో ఇండియా హాకీ కేంద్రంలో శిక్షణ పొందుతున్న హాకీ క్రీడాకారులకు హాకీ క్రీడా సామాగ్రిని అందజేసే కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. క్రీడాకారులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హాకిలో పేరు ప్రఖ్యాతలు సాధించిన ధ్యాన్ చంద్ లాంటి మంచి క్రీడాకారులు నల్గొండ జిల్లా నుండి రావాలని అన్నారు. ఇందుకు క్రీడాకారులు నిరంతర కృషి,పట్టుదలతో ఆడాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం హాకీ క్రీడాకారులకు మంజూరు చేసిన క్రీడా సామాగ్రిని సద్వినియోగం చేసుకోవాలని, జిల్లాలో మంచి కోచ్ లు ఉన్నారని, వారి సేవలను వినియోగించుకోవాలని కోరారు. క్రీడాకారులకు భవిష్యత్తులో రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నగర మేయర్ తో పాటు, జిల్లా యంత్రాంగం తరఫున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. జిల్లా నుండి జాతీయ ,అంతర్జాతీయ స్థాయి పోటీలకు వెళ్లే క్రీడాకారులకు సహకారం అందిస్తామన్నారు. ఈ సందర్భంగా ఇండియా ప్రాబబుల్స్ కు ఎంపికైన గణేష్, రాకేష్ లను ఈ సందర్భంగా అభినందించారు.. కాగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ జిల్లాలోని కే లో ఇండియా హాకీ సెంటర్లో శిక్షణ పొందుతున్న హాకీ క్రీడాకారులకు సామాగ్రి నిమిత్తమై 2 లక్షల రూపాయలు మంజూరు చేసింది. ఈ మొత్తంతో 40 మంది క్రీడాకారులకు జిల్లా కలెక్టర్ క్రీడా సామాగ్రిని పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లాక్రీడల అభివృద్ధి అధికారి అక్బర్ అలీ, 20వ వార్డు కార్పొరేటర్ అల్లి సుభాష్ యాదవ్, హాకీ జిల్లా కార్యదర్శి ఇమాం కరీం, హాకీ కోచ్ ఎండి యావర్, ఫుట్బాల్ సెక్రెటరీ గిరిబాబు తదితరులు పాల్గొ న్నారు.



# పెట్రోల్ పంపు నిర్వహణపై కలెక్టర్ ఆరా

**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** నీలగిరి మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నల్గొండ ఎస్ఎల్ బి సి వద్ద నిర్వహిస్తున్న పెట్రోల్ పంపును జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పెట్రోల్ పంపు నిర్వహిస్తున్న మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులతో ఆయన మాట్లాడుతూ పెట్రోల్ పంపు నిర్వహణలో ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. కాగా తమకు ఎలాంటి ఇబ్బందులు లేవని నిర్వాహకులు తెలపగా, పెట్రోల్ పంపును సక్రమంగా నిర్వహించాలని, డ్రెస్ కోడ్ పాటించాలని, అలాగే రికార్డులు సైతం ఎప్పటికప్పుడు ఏ రోజుకారోజు నిర్వహించాలని, లెక్కలు కూడా ఎప్పటికప్పుడు రాయాలని, బయటి వాహనాలు పెట్రోల్ పంపు నిలిపేందుకు అనుమతించకూడదని , పెట్రోల్ వేయించుకున్న అనం తరం వాహనాలు వెళ్లేలా చూడాలని, పంపులో పరిశుభ్రత పాటిం చాలని, ఏవైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. త్వరలోనే సిఎన్ జి గ్యాస్ ను ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.

# భారత్ క్లీన్‌స్వీప్




## అభిషేక్ విధ్వంసం.. 30 బంతుల్లోనే శతకం
## 127 రన్స్‌తో అఫ్ఘాన్ చిత్తు
## నితీశ్, బిష్ణోయ్‌లకు మూడేసి వికెట్లు

న్యూఢిల్లీ: డాషింగ్ ఓపెనర్ అభిషేక్ శర్మ (34 బంతుల్లో 9 ఫోర్లు, 11 సిక్సర్లతో 108) మరోసారి విజృంభించాడు. గురువారం అఫ్ఘానిస్థాన్‌తో జరిగిన మూడో టీ20లో ఆకాశమే హద్దుగా చెలరేగి కేవలం 30 బంతుల్లోనే రికార్డు శతకం బాదేశాడు. అతడి ధాటికి సంజూ శాంసన్ (35 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్సర్లతో 50) నిలకడ తోడయ్యింది. అనంతరం భారత బౌలర్ల విజృంభణకు అఫ్ఘాన్ బ్యాటర్లంతా కలిసి అభిషేక్ స్కోరును కూడా అందుకోలేకపోయారు. దీంతో భారత్ 127 పరుగుల భారీ తేడాతో ఘనవిజయం సాధించింది. అలాగే 3-0తో ఈ సిరీస్‌ను సైతం క్లీన్‌స్వీప్ చేసింది. మ్నుందుగా బ్యాటింగ్‌కు దిగిన భారత్ 20 ఓవర్లలో 7 వికెట్లకు 221 పరుగులు చేసింది. శ్రేయాస్ (29) ఫర్వాలేదనిపించాడు. ఒమర్జాయ్‌కు రెండు వికెట్లు దక్కాయి. ఆ తర్వాత ఛేదనలో అఫ్ఘాన్ 14.1 ఓవర్లలో 94 పరుగులకు కుప్పకూలింది. జద్రాన్ (25) టాప్ స్కోరర్. నితీశ్, బిష్ణోయ్‌లకు మూడేసి.. అక్షర్‌కు 2 వికెట్లు లభించాయి. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌తో పాటు ప్లేయర్ ఆఫ్ ద సిరీస్ కూడా అభిషేక్‌కు దక్కింది. పేకమేడలా..: భారీ ఛేదనలో అఫ్ఘాన్ జట్టు ఏ దశలోనూ లక్ష్యం వైపు సాగలేకపోయింది. భారత బౌలర్ల ధాటికి కనీసం వంద పరుగులైనా చేయలేక చతికిలపడింది. నాలుగో ఓవర్‌లోనే గుర్బాజ్‌ను స్పిన్నర్ అక్షర్ అవుట్ చేయడంతో తడబాటు ఆరంభమైంది. పవర్‌ప్లేలో జట్టు 51 పరుగులు చేసినప్పటికీ 4 వికెట్లు కోల్పోయి ఓటమి దిశగా సాగింది. నితీశ్ 12వ ఓవర్‌లో ఏకంగా నబీ (8), ఒమర్జాయ్ (17), ముజీబుర్ (0)లను పెవిలియన్‌కు చేర్చగా అఫ్ఘాన్ 82/8 స్కోరుతో ఓటమి అంచున నిలిచింది. చివరకు మరో 35 బంతులుండగానే భారత్ మ్యాచ్‌ను ముగించింది.

ఎడా పెడా: టాస్ కోల్పోయి బ్యాటింగ్‌కు దిగిన భారత్ ఇన్నింగ్స్‌లో ఓపెనర్ అభిషేక్ శర్మ రఫ్ఫాడించాడు. రెండో ఓవర్‌లో 6,4,6తో మొదలెట్టిన అభిషేక్ మూడో ఓవర్‌లో 23 పరుగులు చేశాడు. ఇక నబీ వేసిన ఇన్నింగ్స్ ఐదో ఓవర్‌లోనైతే 29 రన్స్ సమకూరాయి. దీంతో పవర్‌ప్లేలోనే జట్టు 100 పరుగులతో నిలిచింది. అభిషేక్ ఆ తర్వాత కూడా జోరు కొనసాగించి 30 బంతుల్లోనే శతకం బాదేశాడు. అయితే కాసేపటికే స్పిన్నర్ రషీద్ అతడి విధ్వంసానికి బ్రేక్ వేయడంతో తొలి వికెట్‌కు 142 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. ఆ తర్వాత అఫ్ఘాన్ బౌలర్లు పట్టు సాధించడంతో భారత్ వికెట్లను వేగంగానే కోల్పోయింది. తిలక్ (2) రనౌట్ కాగా.. శాంసన్‌ను ఒమర్జాయ్ అవుట్ చేశాడు. చివరి ఐదు ఓవర్లలో 37 పరుగులే చేసి నాలుగు వికెట్లను కోల్పోయింది.




# అగార్కర్‌కు గుడ్‌బై?


## కొత్త చీఫ్ సెలెక్టర్ రేసులో ఇద్దరు మాజీ క్రికెటర్లు!

భారత సీనియర్ పురుషుల క్రికెట్ జట్టు చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ పదవీకాలం ఈ నెలతో ముగియనున్నట్లు తెలుస్తోంది. ఆయనకు పొడిగింపు ఇవ్వకపోవచ్చని బీసీసీఐ వర్గాలు తెలిపాయి. అగార్కర్ స్థానంలో మాజీ క్రికెటర్లు పార్థివ్ పటేల్, ప్రజ్ఞాన్ ఓజా పేర్లు పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. అగార్కర్ పదవీకాలాన్ని వచ్చే ఏడాది వన్డే ప్రపంచకప్ వరకు పొడిగించే అవకాశం ఉందన్న వార్తలు గతంలో వచ్చాయి. అయితే బీసీసీఐలోని ఓ వర్గం మాత్రం ఆయనకు పొడిగింపు దాదాపు ఉండదనే అభిప్రాయంతో ఉన్నట్లు తెలుస్తోంది. శుక్రవారం బీసీసీఐ వార్షిక సర్వసభ్య సమావేశం జరగనుంది. ఈ నేపథ్యంలో అగార్కర్‌కు పొడిగింపు దక్కే అవకాశం తక్కువగా ఉందని సమాచారం. బుధవారం జరిగిన సెలెక్షన్ సమావేశమే అగార్కర్ ఛైర్మన్‌గా చివరి సమావేశం కావచ్చని బీసీసీఐ వర్గాలు తెలిపాయి. ఆ సమావేశంలోనే వెస్టిండీస్‌తో జరగనున్న వన్డే, టీ20 సిరీస్‌లకు భారత జట్లను ఎంపిక చేశారు. రెస్ట్ ఆఫ్ ఇండియా జట్టును కూడా అగార్కర్ నేతృత్వంలోని సెలెక్షన్ కమిటీనే ఎంపిక చేసింది. అగార్కర్ స్థానంలో పార్థివ్ పటేల్, ప్రజ్ఞాన్ ఓజా పేర్లు ముందంజలో ఉన్నట్లు సమాచారం. ఇద్దరూ ఐపీఎల్‌లో మూడుసార్లు విజేతలుగా నిలిచిన జట్లలో సభ్యులుగా ఉన్నారు. పార్థివ్ వికెట్ కీపర్ బ్యాటర్ కాగా.. ఓజా మాజీ స్పిన్నర్. అగార్కర్ నేతృత్వంలోని సెలెక్షన్ కమిటీ వెస్టిండీస్‌తో వన్డే సిరీస్‌కు రోహిత్ శర్మను ఎంపిక చేసింది. వచ్చే ఏడాది వన్డే ప్రపంచకప్ ప్రణాళికల్లో రోహిత్ లేడని గతంలో సెలెక్టర్లు చెప్పినట్లు వార్తలు వచ్చాయి. ఇంగ్లాండ్‌తో వరుసగా రెండు వన్డేల్లో తక్కువ స్కోర్లు చేయడంతో రోహిత్‌పై ఒత్తిడి పెరిగింది. అయితే చివరి వన్డేలో 138 పరుగుల అద్భుత ఇన్నింగ్స్‌తో అతడు గట్టి సమాధానం ఇచ్చాడు.



# పృథ్వీ షా జీవితంలో ఊహించని పరిణామం..

## ఆరు నెలలకే ఎంగేజ్‌మెంట్ బ్రేక్



టీమిండియా క్రికెటర్ పృథ్వీ షా వ్యక్తిగత జీవితంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. కాబోయే భార్య ఆకృతి అగర్వాల్‌తో విడిపోతున్నట్లు ప్రకటించారు. ఆరు నెలల క్రితమే వీరి నిశ్చితార్థం జరిగింది. సోషల్ మీడియా ద్వారా ఆకృతి గురువారం ఈ విషయం వెల్లడించారు. తమ భవిష్యత్తు లక్ష్యాలు, పరిస్థితులు వేర్వేరుగా ఉన్నాయని గుర్తించిన తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆకృతి తెలిపారు. ఇద్దరి అంగీకారంతోనే విడిపోవాలని నిర్ణయించుకున్నామని చెప్పారు. ఈ విషయంలో ఎలాంటి ఊహాగానాలు చేయొద్దని, తమ వ్యక్తిగత జీవితాన్ని గౌరవించాలని ఆమె కోరారు. “మా భవిష్యత్తు లక్ష్యాలు, పరిస్థితులు వేర్వేరుగా ఉండటంతో విడిపోవాలని నిర్ణయించుకున్నాం. ఒకరిపై ఒకరికి ప్రేమ, గౌరవం ఉన్నప్పటికీ.. మా దారులు కలిసి సాగవని అంగీకరించాం. ప్రస్తుత పరిస్థితులు, బాధ్యతలను దృష్టిలో పెట్టుకుని విడివిడిగా ముందుకు వెళ్లాలని నిర్ణయించుకున్నాం” అని ఆకృతి ఇన్‌స్టాగ్రామ్‌లో పేర్కొన్నారు. ఈ ఏడాది మార్చి 8న పృథ్వీ షా, ఆకృతి అగర్వాల్ తమ ఎంగేజ్‌మెంట్‌ను ప్రకటించాడు. ఈ సందర్భంగా పృథ్వీ షా పలు రొమాంటిక్ ఫొటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశాడు. ఓ ఫొటోలో మోకాళ్లపై కూర్చుని ఆకృతికి ప్రపోజ్ చేస్తున్నట్లు కనిపించాడు. మరో ఫొటోలో ఇద్దరూ ఎంగేజ్‌మెంట్ ఉంగరాలను చూపించారు. “మైదానంలో సిక్సర్ల నుంచి.. జీవితంలో జీవితకాల హిట్ల వరకు. ఆమె నా పర్ఫెక్ట్ ఇన్నింగ్స్” అంటూ అప్పట్లో పృథ్వీ షా పోస్ట్ చేశాడు. తాజా ప్రకటన తర్వాత పృథ్వీ షా తన ఇన్‌స్టాగ్రామ్ నుంచి ఎంగేజ్‌మెంట్ ఫొటోలను తొలగించాడు. ఇక క్రికెట్ విషయానికి వస్తే.. 2018లో వెస్టిండీస్‌పై టెస్టు అరంగేట్రంలోనే సెంచరీతో పృథ్వీ షా ఆకట్టుకున్నాడు. అయితే ఆ తర్వాత అతడి కెరీర్‌లో ఒడుదొడుకులు ఎదురయ్యాయి. 2024 అక్టోబరులో ముంబయి రంజీ జట్టు నుంచి బయటకొచ్చాడు. ప్రస్తుతం మహారాష్ట్ర తరఫున దేశవాళీ క్రికెట్ ఆడుతున్నాడు. ఐపీఎల్ 2026 వేలంలో తొలుత అమ్ముడుపోని అతడిని ఢిల్లీ క్యాపిటల్స్ రూ.75 లక్షలకు కొనుగోలు చేసింది. అయితే ఆ సీజన్‌లో ఒక్క మ్యాచ్‌లోనూ ఆడలేదు.

# 14 గంటల వెయిటింగ్.. గదులు లేవు, తిండి లేదు..

## ఆసియా క్రీడల్లో భారత అథ్లెట్ల కష్టాలు!




ఆసియా క్రీడల కోసం జపాన్‌లోని నాగోయాకు చేరుకున్న భారత అథ్లెట్లకు చేదు అనుభవం ఎదురైంది. అక్రిడిటేషన్లు ఉన్నప్పటికీ పలువురు క్రీడాకారులకు సకాలంలో వసతి గదులు కేటాయించలేదు. దీంతో 12 గంటలకు పైగా, కొందరు 14 గంటల వరకు గదుల కోసం వేచి చూడాల్సి వచ్చింది. ఈ సమయంలో ఆహారం కూడా అందుబాటులో లేకపోవడంతో అథ్లెట్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు ‘ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్’ పేర్కొంది. భారత రోయింగ్ బృందానికి చెందిన క్రీడాకారులు మంగళవారం ఢిల్లీ నుంచి రెండు బృందాలుగా జపాన్‌కు బయల్దేరారు. బ్యాంకాక్‌లో విరామం తర్వాత తొలి బృందం బుధవారం ఉదయం 8 గంటల సమయంలో నాగోయా చేరుకుంది. అక్కడి నుంచి గంట తర్వాత వసతి కోసం ఏర్పాటు చేసిన క్రూజ్ నౌక వద్దకు వెళ్లారు. అయితే గదులు సిద్ధంగా లేకపోవడంతో అక్కడే నిరీక్షించాల్సి వచ్చింది. ఓ రోయర్ ‘ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్’తో మాట్లాడుతూ.. ఉదయం 9 గంటలకు వసతి కేంద్రానికి చేరుకున్నామని, రాత్రి 8.30 గంటల సమయానికి కొద్దిమందికే గదులు లభించాయని తెలిపారు. గదులు పొందిన వారిని కూడా మరికొందరు క్రీడాకారులతో కలిసి ఉండాలని కోరినట్లు చెప్పారు. రోయర్లే కాకుండా భారత షూటర్లు, మరో రెండు జట్లకు కూడా ఇదే పరిస్థితి ఎదురైనట్లు నివేదిక పేర్కొంది. షూటర్లకు కేటాయించిన వసతి కేంద్రాన్ని ఇతర దేశాల బృందాలకు ఇవ్వడంతో వారు మరో హోటల్‌లో బస చేయాల్సి వచ్చింది. భారత ఒలింపిక్ సంఘానికి చెందిన కొందరు సభ్యులను కూడా సమీపంలోని మరో హోటల్‌కు తరలించారు. వైద్య బృందం కూడా తాత్కాలికంగా వారితో కలిసి సర్దుకోవాల్సి వచ్చింది. క్రీడాకారులు, బృందాల సంఖ్యను నిర్వాహకులు సరిగా అంచనా వేయకపోవడం వల్లే ఈ సమస్య తలెత్తినట్లు నివేదిక పేర్కొంది. అందుబాటులో ఉన్న వసతిలో కొంత భాగాన్ని ఇతర దేశాల బృందాలకు కేటాయించడంతో భారత అథ్లెట్లకు గదుల కొరత ఏర్పడినట్లు తెలిపింది. ఆసియా క్రీడల ఆరంభానికి ముందే వసతి ఏర్పాట్లలో తలెత్తిన ఈ గందరగోళం భారత బృందాలకు ఇబ్బందికరంగా మారింది.

# విచారణకు హాజరుకావాల్సిందే..

## పాక్ క్రికెటర్ రిజ్వాన్‌కు కోర్టు ఆదేశం

పాకిస్థాన్ సీనియర్ క్రికెటర్లు మహమ్మద్ రిజ్వాన్, ఇమామ్ ఉల్ హక్‌ల భవితవ్యంపై ఉత్కంఠ నెలకొంది. ‘నేషనల్ సైబర్ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ’ (ఎన్‌సీసీఐఏ) జారీ చేసిన నోటీసులను సవాల్ చేస్తూ వికెట్ కీపర్ బ్యాటర్ రిజ్వాన్ దాఖలు చేసిన పిటిషన్‌ను లాహోర్ హైకోర్టు కొట్టివేసింది. దీంతో ఈ ఇద్దరు ఆటగాళ్లపై క్రమశిక్షణ చర్యలు తీసుకునే దిశగా పాకిస్థాన్ క్రికెట్ బోర్డ్ (పీసీబీ) అడుగులు వేసే అవకాశం కనిపిస్తోంది. నేడు ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన లాహోర్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలియా నీలమ్, ఇరుపక్షాల వాదనలు విన్న తర్వాత దానిని కొట్టివేస్తున్నట్లు ప్రకటించారు. విచారణ సందర్భంగా రిజ్వాన్ తరఫు న్యాయవాది ఖాజీ ఉమైర్ అలీ వాదనలు వినిపిస్తూ, తన క్లయింట్‌కు ఎన్‌సీసీఐఏ నోటీసులు జారీ చేసిందని తెలిపారు. దీనిపై స్పందించిన చీఫ్ జస్టిస్, “మీరు వెళ్లి నోటీసులకు సమాధానం ఇవ్వాలి. మీకు నోటీసు ఎప్పుడు జారీ అయింది?” అని ప్రశ్నించారు. లార్డ్స్ టెస్ట్ తర్వాత తన క్లయింట్‌ను హోటల్ లాబీకి పిలిచి, ఎలాంటి నోటీసు లేకుండా విచారించారని, అతని మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారని న్యాయవాది కోర్టుకు వివరించారు. మూడు గంటల్లో ఫోన్ తిరిగి ఇస్తామని చెప్పి తీసుకున్నారని, కానీ ఇప్పటికీ ఇవ్వలేదని, ఇది దురుద్దేశాన్ని సూచిస్తోందని వాదించారు. క్రికెటర్లను అవినీతి నుంచి కాపాడేందుకు ఐసీసీ యాంటీ కరప్షన్ యూనిట్ సరైన వేదిక అని, ఈ కేసును ఆ విభాగానికి ఎందుకు అప్పగించలేదని ఆయన ప్రశ్నించారు. ఎన్‌సీసీఐఏ అధికార పరిధిని, దర్యాప్తు తీరును ఆయన సవాల్ చేశారు. ప్రస్తుత పరిణామాలను గమనిస్తున్న విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. ఎన్‌సీసీఐఏ అధికారులు రిజ్వాన్, ఇమామ్‌ల నుంచి స్వాధీనం చేసుకున్న మొబైల్ ఫోన్లకు ఫోరెన్సిక్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. వచ్చే వారంలోగా ఈ పరీక్షల నివేదికను పీసీబీకి సమర్పించనున్నారు. ఈ నివేదికలో వెల్లడయ్యే అంశాల ఆధారంగానే పీసీబీ తదుపరి చర్యలు తీసుకోనుంది. ఫోరెన్సిక్ పరీక్షలో అసాధారణంగా ఏమీ లభించకపోతే, ఆటగాళ్లకు ఉపశమనం లభించే అవకాశం ఉందని ఆ వర్గాలు తెలిపాయి. దీంతో ఇప్పుడు అందరి దృష్టి ఎన్‌సీసీఐఏ నివేదికపైనే కేంద్రీకృతమైంది.

# ఐసీసీ డిప్యూటీ ఛైర్మన్‌గా తవెంగ్వా ముకులాని

## చరిత్రలో తొలిసారిగా జింబాబ్వేకు అవకాశం

అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) కొత్త డిప్యూటీ ఛైర్మన్‌గా జింబాబ్వేకు చెందిన తవెంగ్వా ముకులాని నియమితులయ్యారు. ఐసీసీ బోర్డు డైరెక్టర్లు ఆయన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇప్పటివరకు ఈ పదవిలో ఉన్న ఇమ్రాన్ ఖ్వాజా స్థానంలో ముకులానీ బాధ్యతలు చేపట్టనున్నారు. ఆయన ఈ పదవిలో 2027 నవంబర్ వరకు కొనసాగుతారు. ఈ నియామకంతో ఐసీసీ డిప్యూటీ ఛైర్మన్ పదవిని అలంకరించిన తొలి జింబాబ్వే వ్యక్తిగా ముకులాని చరిత్ర సృష్టించారు. ప్రస్తుతం ముకులాని జింబాబ్వే క్రికెట్ బోర్డు ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. ఐసీసీలో జింబాబ్వే ప్రతినిధిగా ఉండటంతో పాటు, ఫైనాన్స్ అండ్ కమర్షియల్ అఫైర్స్ (F&CA), నామినేషన్స్ కమిటీలలో సభ్యుడిగా, హెచ్‌ఆర్ అండ్ రెమ్యూనరేషన్ కమిటీకి హెడ్ గానూ పనిచేస్తున్నారు. దక్షిణాఫ్రికా, నమీబియాలతో కలిసి 2027 ఐసీసీ పురుషుల క్రికెట్ ప్రపంచకప్‌కు జింబాబ్వే సహ-ఆతిథ్యం ఇవ్వనున్న తరుణంలో ముకులాని నియామకం ప్రాధాన్యం సంతరించుకుంది. దాదాపు 24 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ప్రపంచకప్ మళ్లీ ఆఫ్రికాకు తిరిగి వస్తున్న వేళ, ఆయన అనుభవం ఐసీసీకి కీలకం కానుంది. ఈ సందర్భంగా ముకులాని మాట్లాడుతూ.. “నాపై నమ్మకం ఉంచిన ఐసీసీ బోర్డు డైరెక్టర్లకు కృతజ్ఞతలు. ఐసీసీ ఛైర్మన్ జై షా నాయకత్వంలో పనిచేయడానికి ఎదురుచూస్తున్నాను. ఆయన మార్గదర్శకత్వంలో క్రికెట్‌ను మరింతగా విస్తరించేందుకు కృషి చేస్తాను. ఒలింపిక్స్‌లో క్రికెట్ పునరాగమనం వంటి ఉత్తేజకరమైన ఈ సమయంలో, ప్రపంచ క్రికెట్ ప్రయోజనాల కోసం పనిచేస్తాను” అని తెలిపారు. ఐసీసీ ఛైర్మన్ జై షా స్పందిస్తూ.. “డిప్యూటీ ఛైర్మన్‌గా ఎన్నికైన తవెంగ్వా ముకులానీకి అభినందనలు. క్రికెట్ పరిపాలనలో ఆయన అనుభవం, ప్రపంచ ఆటపై ఆయనకున్న అవగాహన ఐసీసీ బోర్డుకు అమూల్యమైనవి. ఆయన నియామకం జింబాబ్వేకు ఒక చారిత్రక మైలురాయి. ప్రపంచవ్యాప్తంగా క్రికెట్‌ను బలోపేతం చేయడానికి ఆయనతో కలిసి పనిచేస్తాను” అని పేర్కొన్నారు.



# 20 ఏళ్లలో ఇంతటి అందగాడిని చూడలేదట..!

మిల్కీ బ్యూటీ తమన్నా కెరీర్ ఖతం అని అనుకున్న ప్రతిసారి లక్కీగా ఆఫర్లు దక్కించుకుంటూ వస్తుంది. గత పదేళ్లుగా టాలీవుడ్‌లో అడపా దడపా సినిమాల్లో కనిపిస్తూ బాలీవుడ్‌లో ఎక్కువ సినిమాలు చేస్తున్న ఈ ముద్దుగుమ్మ తాజాగా 'ది వాన్' అనే హిందీ సినిమాలో నటించింది. సిద్దార్థ్ మల్హోత్రా హీరోగా నటించిన ఈ సినిమాలో తమన్నా హీరోయిన్‌గా నటించడం ద్వారా మరోసారి బాలీవుడ్ మీడియాలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. తమన్నా బాలీవుడ్‌లో సైతం ఇక మీదట ఆఫర్లు అందుకోవడం కష్టం అనుకుంటున్న సమయంలో అనూహ్యంగా ఈ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అయింది. దీపక్ కుమార్ మిశ్రా దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాను సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. తాజాగా సినిమా ట్రైలర్ లాంచ్ కార్యక్రమం జరిగింది.

తమన్నా 'ది వాన్' మూవీ ట్రైలర్ లాంచ్ కార్యక్రమంలో మాట్లాడుతూ... సిద్దార్థ్ మల్హోత్ర మంచి కో స్టార్ అంది. అంతే కాకుండా తన 20 ఏళ్ల సినీ ప్రస్థానంలో సిద్దార్థ్ మల్హోత్ర వంటి దయా హృదయుడిని చూడలేదని, అంతే కాకుండా ఇంతటి అందగాడిని కూడా చూడలేదు అంది. హ్యాండ్సమ్ అనే పదంకు సిద్దార్థ మల్హోత్ర సరిగ్గా సెట్ అవుతాడు అంది. సినిమాలో అతడితో కలిసి ప్రయాణించడం సంతోషాన్ని ఇచ్చిందని తమన్నా చెప్పుకొచ్చింది. ఒక మంచి కోస్టార్, ఒక మంచి వ్యక్తి అని సిద్దార్థ్ గురించి తమన్నా చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఒక హీరో గురించి ఈ స్థాయిలో ఒక హీరోయిన్ మాట్లాడటం చాలా అరుదుగా చూస్తూ ఉంటామని, మనసుకు నచ్చిన వారి గురించి మాత్రమే ఇలా మాట్లాడుతారని, మనసులో ఉన్న వారి గురించి మాత్రమే ఇలా మాట్లాడగలరు అని పలువురు సోషల్ మీడియాలో కామెంట్ చేస్తున్నారు.



# ఆ విషయంలో రష్మిక తర్వాతే ఎవరైనా!

నేషనల్ క్రష్ రష్మిక మందన్న గత ఏడాది ఏకంగా అయిదు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అందులో 'ఛావా' ఏ స్థాయి విజయాన్ని సొంతం చేసుకుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. బాలీవుడ్‌తో పాటు దేశ వ్యాప్తంగా ఛావా సినిమా సూపర్ హిట్‌గా నిలవడంతో పాటు, ఆ సినిమాలో రష్మిక పోషించిన యేసు బాయి పాత్రకు మంచి పేరును సొంతం చేసుకుంది. ఇంకా గత ఏడాదిలోనే వచ్చిన థామా, గర్ల్ ఫ్రెండ్ సినిమాలతోనూ రష్మిక మందన్న నటిగా మంచి దక్కించుకుంది. గత ఏడాది నటిగా సంతృప్తిని ఇచ్చే పాత్రలతో పాటు, కమర్షియల్‌గా సూపర్ హిట్ అయిన సినిమాలను చేయడం ద్వారా రష్మిక మందన్నకు గత ఏడాది గుర్తుండి పోతుంది అనడంలో సందేహం లేదు. అయితే ఈ ఏడాది రష్మిక జోరు గత ఏడాది స్థాయిలో లేదని అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు రష్మిక నటించిన కాక్‌టెయిల్ 2 మాత్రమే విడుదలైంది. ఈ ఏడాది చివర్లో రష్మిక మందన్న సినిమాల సందడి ఉండబోతుంది. వచ్చే నెలలో విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జంటగా నటించిన 'రణబాలి' సినిమా విడుదలకు సిద్ధంగా ఉంది. రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. పెళ్లి తర్వాత విజయ్, రష్మిక కలిసి నటించిన మొదటి సినిమా ఇదే కావడంతో ఆసక్తి మరింతగా పెరిగింది. రణబాలిలో రష్మిక లుక్‌కి మంచి మార్కులు పడ్డాయి. ఇక రష్మిక నటించిన లేడీ ఓరియంటెడ్ మూవీ 'మైసా' సైతం ఇదే ఏడాదిలో విడుదల కాబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. మైసాను ఇప్పటికే విడుదల చేయాలని మేకర్స్ భావించినప్పటికీ షూటింగ్ ఆలస్యం కావడంతో విడుదల ఆలస్యం అయింది. ఈ ఏడాది చివరి వరకు అయినా మైసాను విడుదల చేయాలనే పట్టుదలతో ఉన్నారు. రణబాలి, మైసా సినిమాలతో ఈ ఏడాది రాబోతున్న రష్మిక మందన్న మరో వైపు అల్లు అర్జున్ నటిస్తున్న 'రాకా' సినిమాలోనూ కీలక పాత్రలో కనిపించబోతుందనే వార్తలు వస్తున్నాయి. ఇన్ని సినిమాలు ఉండగానే తాజాగా రష్మిక లెజెండ్రీ సింగర్ ఎంఎస్ సుబ్బలక్ష్మి జీవిత చరిత్ర ఆధారంగా రూపొందబోతున్న 'ఎం ఎస్' సినిమాకు సైన్ చేసింది. ఇటీవల కమల్ హాసన్ చేతుల మీదుగా ఈ సినిమా షూటింగ్ ప్రారంభం అయింది. ఎంఎస్ సుబ్బలక్ష్మి వంటి లెజెండ్రీ సింగర్ బయోపిక్‌లో నటించే అవకాశం దక్కించుకోవడం అనేది కచ్చితంగా గొప్ప విషయం. రష్మికకు దక్కిన ఈ ఆఫర్‌ను అదృష్టంగా ఆమె అభిమానులు మాట్లాడుకుంటున్నారు. బాలీవుడ్‌లో ఎంతో మంది స్టార్స్ ఉండగా, సౌత్‌లోనూ చాలా మంది సీనియర్, జూనియర్ స్టార్ హీరోయిన్స్ ఉండగా రష్మికకి ఈ ఛాన్స్ దక్కడం అంటే మామూలు విషయం కాదు.

# 'ప్యారడైజ్'తో నాని మార్కెట్.. ఒక్కసారిగా ఇంత పెరిగిందా?

నాని ది ప్యారడైజ్ విడుదలకు ఇంకా వారం ఉండగానే బిజినెస్ లెక్కలు హాట్ టాపిక్ అవుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లోనే రూ.100 కోట్లకు పైగా థియేట్రికల్ బిజినెస్ జరిగిందనే టాక్ వస్తోంది. అయితే ఏరియా వారీగా బయటకు వచ్చిన మరో ట్రేడ్ లెక్కలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ కలిపి రూ.75.7 కోట్లుగా ఉంది. తెలుగు వెర్షన్ వరల్డ్‌వైడ్ హక్కులు మాత్రం రూ.103.7 కోట్ల వరకు వెళ్లినట్లు చెబుతున్నారు. ఏ లెక్క తీసుకున్నా నాని కెరీర్‌లో ఇది పెద్ద జంప్. సరిపోదా శనివారం.. తెలుగు రాష్ట్రాల బిజినెస్ దాదాపు రూ.30 కోట్ల దగ్గరే ఉంది. అక్కడి నుంచి ప్యారడైజ్ రూ.75 కోట్లకు పైగా వెళ్లడం అంటే రెండేళ్లలోనే మార్కెట్ రెండింతలకు మించి పెరిగింది. దసరా, హాయ్ నాన్న, హిట్ 3 సినిమాలు మంచి బూస్ట్ ఇచ్చాయి.



రి'దసరా' తర్వాత శ్రీకాంత్ ఓదెలతో నాని చేస్తున్న రెండో సినిమా కావడం కూడా 'ప్యారడైజ్' బిజినెస్‌కు కలిసొచ్చింది. 'దసరా' నాని కెరీర్‌లోనే భారీ వసూళ్లు సాధించిన సినిమాల్లో ఒకటిగా నిలిచింది. ఇప్పుడు అదే కాంబినేషన్ మరింత పెద్ద బడ్జెట్‌తో 'ప్యారడైజ్' చేసింది. దానికి అనిరుధ్ సంగీతం, పాన్ ఇండియా రిలీజ్ కూడా తోడయ్యాయి. నైజాం హక్కులే రూ.35 కోట్ల వరకు వెళ్లినట్లు ట్రేడ్ వర్గాల్లో లెక్కలు వినిపిస్తున్నాయి. అయితే ఒక్క 'ప్యారడైజ్'తోనే నాని టైర్ 1లోకి వచ్చేశాడని చెప్పేయడం కాస్త తొందరే. పెద్ద హీరోల సినిమాలకు ఈ స్థాయి బిజినెస్ ఒక్క సినిమాతో ఆగదు. తర్వాతి సినిమాలకు కూడా అదే రేంజ్‌లో రేట్లు రావాలి. ఓపెనింగ్స్ కూడా ఆ స్థాయిలో ఉండాలి. నాని తర్వాతి సినిమాకు కూడా బయ్యర్లు ఇదే రేంజ్‌లో వెళ్లితేనే ఈ మార్కెట్ నిలబడినట్లు అవుతుంది. తెలుగు వెర్షన్ వరల్డ్‌వైడ్ బిజినెస్ రూ.100 కోట్లకు పైగా ఉంటే 'ప్యారడైజ్'కు కూడా పెద్ద టార్గెట్ ఉన్నట్టే. నాని గత సినిమాలతో పోలిస్తే ఈసారి ఎక్కువ షేర్ రావాల్సి ఉంటుంది. ఓవర్సీస్ హక్కులు కూడా రూ.18 కోట్ల వరకు వెళ్లినట్లు ట్రేడ్ వర్గాల్లో వినిపిస్తోంది. మొదటి రోజు నుంచే ఈ బిజినెస్‌కు తగ్గ ఓపెనింగ్స్ వస్తే నాని మార్కెట్ గురించి తర్వాతి లెక్కలు ఇంకా పెరగొచ్చు. సెప్టెంబర్ 24న సినిమా విడుదల కానుంది. ట్రైలర్ లేకుండానే థియేటర్లలోకి వెళ్లాలని టీమ్ నిర్ణయించడం మరో హైలెట్ ట్విస్ట్.మీ. సెప్టెంబర్ 23 రాత్రి నుంచే పెయిడ్ ప్రీమియర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఆ షోల నుంచే టాక్ బలంగా వస్తే నాని కొత్త బిజినెస్ రేంజ్‌కు బాక్సాఫీస్ దగ్గర మొదటి ఛాలెంజ్ అక్కడే మొదలవుతుంది. మరి ది ప్యారడైజ్ ఆడియన్స్ అంచనాలను ఎంతవరకు అందుకుంటుందో చూడాలి.



# చీరకట్టులో అనసూయ గ్లామర్ టచ్!

బుల్లితెరపై యాంకర్‌గా రచ్చ చేసి, వెండితెరపై నటిగా తనదైన ముద్ర వేసిన అందాల భామ అనసూయ భరద్వాజ్ తాజాగా పోస్ట్ చేసిన చీరకట్టు ఫోటోలు ఇంటర్నెట్‌లో షేక్ చేస్తున్నాయి. సాంప్రదాయ దుస్తుల్లోనూ తనదైన గ్లామర్ టచ్ ఇస్తూ, కర్లీ హెయిర్‌తో ఆమె ఇచ్చిన పోజులు కుర్రకారును విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ ట్రెండింగ్‌లో ఉండే ఈ గ్లామరస్ యాంకర్, లేటెస్ట్‌గా పంచుకున్న ఈ స్టైలిష్ పిక్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. ఆ విశేషాలు మీకోసం.. తాజా ఫోటోషూట్ కోసం అనసూయ ఆలివ్ గ్రీన్ కలర్ జార్జెట్ చీరను ఎంచుకుంది. క్లాసిక్ వైట్ బ్లాక్-ప్రింటెడ్ స్ట్రిప్స్ పాటర్న్‌తో ఉన్న ఈ చీరకు మ్యాచింగ్‌గా ఆలివ్ గ్రీన్ స్లీవ్‌లెస్ బ్లౌజ్ ధరించి ఎంతో అందంగా మెరిసిపోయింది. ఇక దీనికి తోడు ఓపెన్ అండ్ ఓవీ కర్లీ హెయిర్‌స్టైల్ జతచేసి ఇచ్చిన పోజులు ఆమె లుక్‌కు ప్రత్యేక ఆకర్షణను తెచ్చిపెట్టాయి. సోషల్ మీడియాలో ఈ పిక్స్ షేర్ చేసిన క్షణాల్లోనే విపరీతంగా వైరల్ అయ్యాయి. అనసూయ అందాన్ని చూసి ఫిదా అయిన అభిమానులు "బ్యూటిఫుల్", "క్యూట్", "నైస్", "ఈ లుక్‌లో నువ్వు నిజంగా మైమరపిస్తున్నావ్" అంటూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. ఇక నిత్యం ఫిట్‌నెస్, వర్కౌట్ వీడియోలతో పాటు ఇలాంటి గ్లామరస్ ఫోటోషూట్లతో అనసూయ నెటిజన్లను అలరిస్తోంది.

Printed, Published and Owned by : GUNDAGONI LINGAIAH and Printed at MANASA PRINTERS, H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001 . and Published at Manasa Publication H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001. Editor: GUNDAGONI LINGAIAH RNI.No. TELTEL/2013/58044. Cell : 9848457689. gundagoni@gmail.com CEO: KANDHULA VENKATARAMANA